వార్తా పత్రికలు
అధిక సంఖ్యలో పుస్తకముల
ముద్రణ కోసం
సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్
ప్రెస్ మల్టీకలర్ వెబ్
ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా
ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్
మీడియాలో రిపోర్టింగ్- డిటిపి-
ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్-
సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్-
అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ
కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 13 విశాఖపట్నం, 15 అక్టోబరు 2022 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

భావితరాల భవిష్యత్తు కోసమే విశాఖ రాజధాని

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర అభివృద్ధి, భవిష్యత్ తరాల కోసం జగన్మోహన్ రెడ్డి విశాఖను పరిపాలన రాజధానిగా చేయాలని తీసుకున్న నిర్ణయానికి ఈ ప్రాంత ప్రజలందరూ మద్దతు పలకాలని, ఈ అవకాశాన్ని వదులుకోకూడదని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. శనివారం జరగనున్న విశాఖ గర్జన ఏర్పాట్లను అమర్నాథ్ శుక్రవారం ఉదయం పరిశీలించారు. స్థానిక ఎల్ఐసి కార్యాలయం సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి శనివారం ఉదయం 9 గంటలకు జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ ప్రారంభం కానుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లను నగర పోలీస్ కమిషనర్ తదితర ఉన్నతాధికారులతో కలసి అమర్నాథ్ పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం జరిగే ర్యాలీలో కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, వ్యాపారులు, ఉద్యోగులు, మహిళలు,వృద్ధులు పాల్గొని తమ ఆకాంక్షలను తెలియజేయనున్నారు అని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలు తెలియ చేసే సమయం ఆసన్నమైందని, ఇప్పుడు మౌనంగా ఉంటే, మన భవిష్యత్ తరాలు తీవ్రంగా నష్టపోతాయని, అందుకే ఉత్తరాంధ్ర ప్రజలు గర్జనకు భారీగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. మన ప్రాంతం అభివృద్ధి చెందకూడదన్న దురుద్దేశంతో అమరావతి రైతులు దండయాత్రగా మనపైకి వస్తున్నారని వాళ్లు కళ్ళు తెరుచుకునేలా ఉత్తరాంధ్ర ప్రజలు బుద్ధి చెప్పాలని అమర్నాథ్ పిలుపునిచ్చారు.

ఇంట్లో సమస్యలు పరిష్కరించుకుని ఆ తర్వాత జన సమస్యలు పరిష్కరించండి: పవన్‌కు అమర్నాథ్ కౌంటర్

గత కొద్ది రోజులుగా జన నాయకుడు పవన్ కళ్యాణ్ విశాఖ గర్జన మీద చేస్తున్న వ్యాఖ్యలను అమర్నాథ్ తిప్పికొట్టారు. పవన్ కళ్యాణ్ జనవాణి పేరుతో విశాఖ వస్తున్నారని, ముందు ఆయన ఇంట్లో సమస్యలను పరిష్కరించుకొని, ఆ తర్వాత జనం సమస్యల గురించి ఆలోచించాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. జనవాణికి తాను హాజరు అవుతానన్న ప్రచారాన్ని అమర్నాథ్ ఖండించారు. పవన్ కి ఏమైనా అవసరం ఉంటే నా దగ్గరికి రావాలి కానీ నేను ఆయన దగ్గరకు వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలను ఇప్పటివరకు పట్టించుకోని పవన్ కళ్యాణ్ కు అకస్మాత్తుగా ఈ ప్రాంత ప్రజలు ఎందుకు గుర్తుకు వచ్చారని ఆయన ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ డబ్బులు ఎక్కువ వస్తాయని కౌల్టీన్లను అమ్ముకుంటున్నారని ఆయన విమర్శించారు.

ఈ కార్యక్రమంలో వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి రవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా పట్టభద్రుల ఎం.ఎల్.సి ఓటర్ల నమోదు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియలో బాగంగా వచ్చిన దరఖాస్తులలో పెండింగ్ ఉన్నవాటిని సత్వరమే పరిశీలించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. శుక్రవారం ఉదయం అన్ని జిల్లాల ఈఆర్ఓ లు మరియు ఏఈఆర్ఓ లతో నమోదు ప్రక్రియపై వీడియో కాన్ఫెరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన పట్టభద్రులు అందరు నవంబర్ 7వ తేదీ లోగా కొత్తగా ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలన్నారు. శాసనసభ నియోజక వర్గాల పరిధిలో ఉండవలసిన ఓటర్ల శాతం 75 కంటే అధికంగా ఉంటే ఓటర్ల వివరాలను మరోమారు క్షుణ్ణంగా పరిశీలించి తప్పులను సరిచేయాలని, అలాగే తక్కువ ఓటర్లు నమోదైన చోట మరోసారి ఓటర్ల వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఇప్పటికే పోలింగ్ స్టేషన్ల వివరాలు, ఓటర్ల మార్పు చేర్పులు చేసుకోవడానికి గరుడ్ యాప్ ను ఇవ్వడం జరిగిందని, ఈ యాప్ వినియోగంపై బూత్ లెవెల్ అధికారులకు (బి.యల్.ఓ) పూర్తి అవగాహన ఉండాలన్నారు. కొత్తగా వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు బి.యల్.ఓ ల ద్వారా పరిశీలించి, అన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు. వాలంటీర్లు ఓటర్ల నమోదు ప్రక్రియలో పాల్గొనరాదని, వారు పాల్గొన్నట్లు ఫిర్యాదులు అందితే విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా నుండి డిఆర్వో శ్రీనివాసమూర్తి, వియంఆర్డీఏ ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి , స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎస్ హెచ్ -16 వెంకటేశ్వర రావు, ఎన్నికల డిప్యూటి తహసీల్దారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కృషి

విజయనగరం: యువతకు ఉద్యోగాలను కల్పించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. దీనిలో భాగంగానే ప్రతీ నియోజకవర్గంలో జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరుగుతోందని చెప్పారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ, డీఆర్‌డీఏ-సీడాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తొలి మెగా జాబ్ మేళాను విజయనగరం పట్టణంలోని కస్సా ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కోలగట్ల మాట్లాడుతూ, ఎటువంటి సిఫార్సులకు తావులేకుండా, అత్యంత పారదర్శకంగా, ప్రతిభ ఉన్నవారికే ఉద్యోగాలను కల్పించడం జరుగుతోందన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి, సుమారు లక్షా, 16వేల మందికి శాశ్వత ఉద్యోగాలను కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతన్నారు. అలాగే వివిధ ప్రయివేటు సంస్థల్లో ఉద్యోగాలను కల్పించేందుకు, ప్రతీ నియోజకవర్గంలో జాబ్ మేళాలను ఏర్పాటు చేయడం జరుగుతోందని చెప్పారు. ఏ ప్రాంతంలో ఉద్యోగం వచ్చినా వెళ్లి చేరాలని, ఉత్సాహం, ధైర్యం, నమ్మకంతో యువత ముందడుగు వేయాలని కోలగట్ల కోరారు.

జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, నిరుద్యోగ సమస్య నిర్మూలన కోసం ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి జాబ్ మేళాలతో మరో గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. దీనికోసం ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణా సంస్థను ఏర్పాటు చేసి, యువతకు విరివిగా ఉద్యోగాలను కల్పిస్తున్నారని చెప్పారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, వచ్చిన ఉద్యోగంలో చేరాలని సూచించారు. దగ్గరలోనే ఉద్యోగం రావాలని ఎదురుచూడకుండా, ఎక్కడ ఉద్యోగం వచ్చినా వెళ్లాలని, ఆ అనుభవం తరువాత మరింత మంచి ఉద్యోగాన్ని పొందేందుకు సహాయ

(మిగతా 2లో)

అభివృద్ధి ఆశావహ జిల్లాగా అనకాపల్లి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి ఆశావహ జిల్లా గా అనకాపల్లి జిల్లాను గుర్తించడం జరిగిందని కేంద్ర విదేశాంగ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి వి.మురళీధరన్ తెలిపారు. శుక్రవారం స్థానిక పెంటకోట కన్వెన్షన్స్ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల లబ్ధిదారుల స్పందనపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ మార్గదర్శకంలో కేంద్ర ప్రభుత్వం భారత ప్రజల సర్వతోముఖ అభివృద్ధికి అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. "సబ్ కే సాత్ సబ్ కా కళ్యాణ్" అందరితో కలిసి అందరి అభివృద్ధికి కృషి చేయడం అనే భావనతో వెనకబడిన ప్రాంతాలు, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. వాటిని మరింత ప్రభావవంతంగా అందించేందుకే కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలో ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఐదవ స్థానంలో మన దేశం ఉందని చెప్పారు. రూ.లక్షా 70 వేల తలసరి ఆదాయం తో ఉన్నామని అయితే అమెరికా వంటి దేశాల్లో దీని కంటే పది రెట్లు తలసరి ఆదాయం నమోదైందన్నారు. దేశ తలసరి ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. స్వాతంత్ర్య సంగ్రామం చేసిన మన పూర్వుల ఆశలు ఆకాంక్షలను చేరుకునే క్రమంలో దేశం అన్ని రంగాల్లో ప్రగతిపథంలో ముందుకు వెళ్లేందుకు మనం కృషి చేయాలన్నారు. దేశ గౌరవం, ఆత్మాభిమానం నిలబెట్టుకోవాలి అన్నారు. దేశం పూర్తిగా అభివృద్ధి చెందాలంటే ముఖ్యంగా ఐదు అంశాలలో ముందుకు పోవాలని చెప్పారు. రవాణా మార్గాలు, పరిశ్రమలు, గ్రామాల్లో సైతం పట్టణ సౌకర్యాలు, ఎగుమతుల దిశగా వ్యవసాయ రంగం, శత శాతం అక్షరాస్యత, వైద్యం ఉండాలనే లక్ష్యంతో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.

అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి. వి. సత్యవతి మాట్లాడుతూ మాతృ యోజన పథకం

(మిగతా 2లో)

గెడ్డలలో పూడికలు తొలగించండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలోని అన్ని ప్రధాన గెడ్డలలోని పూడికలు తొలగించాలని జివిఎంసి కమిషనర్ ఏ రాజాబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జోన్-2, 9వ వార్డు పరిధిలోని వెంకోజిపాలెం జంక్షన్, వెంకోజిపాలెం కొండప్రాంతం తదితర ప్రాంతాలో వార్డు కార్పొరేటర్ కె ఏ రత్న స్వాతి తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో ప్రధాన సమస్యలైన వెంకోజిపాలెం ప్రధాన రహదారి వద్ద ఉన్న గెడ్డ పొంగి చుట్టు ప్రక్కలకు, ఇండ్ల వద్దకు మురుగు నీరు చేరి ప్రజలకు అసౌకర్యం కల్గిస్తుందని, భూగర్భ డ్రైనేజి కూడా ఈ ప్రధాన కాలువకు అనుసంధానమై ఉన్నందున అది లీకై దుర్గంధం వెదజల్లుతుందని, పూడికలు తీయించాలని, కొండవాలు ప్రాంతాలలో మెట్ల మరమ్మత్తులు చేపట్టాలని, స్థానిక కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ స్పందిస్తూ గెడ్డలోని పూడికలు ప్రత్యేకంగా పారిశుధ్య కార్మికులను ఉపయోగించి తీయించాలని, భూగర్భ డ్రైనేజీ లీకులను అరికట్టడంతో పాటూ గెడ్డలలో డ్రైనేజ నీరు కలవకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, కొండవాలు ప్రాంతాలలో మెట్లకు మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. వార్డులో తడి-పొడి చెత్త సేకరణ ఏ విధంగా జరుగుతుంది, క్లాప్ వాహనాలు సమయానికే వస్తున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వర్షాలు అధికంగా పడుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాసం వుందని, నీటి

(మిగతా 2లో)

మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)
ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718
మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.
ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.
అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24X7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.
సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.
లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24X7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24X7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్ఈడీ స్టా, గిన్నెలతో సహా కిచెన్.
పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.
24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.
వివరములకు సంప్రదించండి.
9393949345, 8247526179

(మొదటి పేజీ తరువాయిలు)

ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కృషి

పడుతుందని సూచించారు. వివిధ ప్రయివేటు కంపెనీల్లో మహిళలకు కూడా ఉద్యోగవకాశాలను కల్పించాలని, కంపెనీలను చైర్మన్ కోరారు.

ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు ఉపాధి

కల్పించడమే కాకుండా, స్థానికులకే 70శాతం ఉద్యోగాలు కల్పించాలన్న నిర్ణయానికి ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి కట్టుబడి ఉన్నారని చెప్పారు. ఎటువంటి సిఫార్సు లేకుండానే, అర్హతను బట్టి ఉద్యోగాలు లభిస్తున్నాయని చెప్పారు. యువత తమ ప్రతిభను నిరూపించుకొని, అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో ఎంఎల్‌సి పేనుమత్స సురేష్‌బాబు, మేయర్ వెంకటరావు విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు, డిఆర్‌డిఎ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ ఎన్.గోవిందరావు, జిల్లా ఉపాధికల్పనాధికారి అరుణ, వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

542 మందికి ఉద్యోగాలు

కన్సా ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాలను 542 మందికి ఉద్యోగాలు లభించాయి. మొత్తం 23 కంపెనీలు ఈ జాబ్ మేళాకు వచ్చి, అభ్యర్థుల అర్హతలను పరిశీలించారు. మొత్తం 2590 మంది యువతీయువకులు జాబ్ మేళాకు హాజరయ్యారు. వీరిలో 573 మందిని షార్ట్ లిస్టు చేయగా, వీరిలో 542 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్.గోవిందరావు తెలిపారు.

అభివృద్ధి ఆశావహ జిల్లాగా అనకాపల్లి

దేశంలో తల్లులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. మాతృ మరణాల రేటు గణనీయంగా తగ్గిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 3 వైద్య కళాశాలలో 1 అనకాపల్లికి దక్కిందని తెలిపారు. చారిత్రక ప్రదేశం అయిన బొజ్జన్నకొండ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని, అనకాపల్లికి కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయాలని మంత్రిని కోరారు.

జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ జిల్లా భౌగోళిక సామాజిక ఆర్థిక రంగాలను గూర్చి తెలియజేశారు. జిల్లా ప్రధానంగా వ్యవసాయ ప్రాంతమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల అమలు గూర్చి వివరించారు.

అంతకుముందు వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలను పొందిన లబ్దిదారులు తమకు సదరు పథకాల మూలంగా ఏ విధమైన లబ్ది జరిగింది, ఆర్థికంగా సమృద్ధి సాధించిన విధానాన్ని గూర్చి తెలియజేశారు. అనంతరం మంత్రి మురళీధర్ ను కలెక్టర్ సత్యరించి నూకాలమ్మ అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు.

ఈ సమావేశంలో శాసనమండలి సభ్యులు పి.వి. మాధవ్, చిన్న మధ్య తరహా పరిశ్రమల సంస్థ డైరెక్టర్ మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, జిల్లా రెవిన్యూ అధికారి పి.వెంకట రమణ వివిధ శాఖల జిల్లా అధికారులు లబ్దిదారులు పాల్గొన్నారు.

గెడ్డలలో పూడికలు తొలగించండి

నిల్వలు లేకుండా చూడాలని, దోమల వృద్ధిని అరికట్టాలని, పరిసరాలను పాడిగా ఉంచుకోవాలని, ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలని స్థానిక ప్రజలకు సూచించారు. ప్రతి సచివాలయ కార్యదర్శి వారి వారి పరిధిలోని ప్రతీ ఇంటికి వెళ్లి పారిశుధ్యం, విద్యుత్, త్రాగునీరు, సంక్షేమ, ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకోవాలని ఆదేశించారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, కార్యనిర్వాహక ఇంజినీరు మత్స్యరాజు, ఎసిపి శాస్త్రి, ఎంఎంహెచ్ డాక్టర్ కిషోర్, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మధుమేహ సంబంధిత రెటినోపతి- దృష్టి లోపానికి ప్రధాన కారణాలలో ఒకటి

అరిలోవ, (విశాఖ సమాచారమ్): "డయాబిటిక్ రెటినోపతి (డిఆర్) మధుమేహం ఉన్నవారిలో, ముఖ్యంగా పనిచేసే వయస్సువారిలో చూపు కోల్పవడానికి ఉన్న ప్రధాన కారణాలలో ఒకటి. మధుమేహ రోగులలో మూడింట ఒకవంతుమంది తమ జీవితకాలంలో ఏదో ఒక సమయంలో డయాబిటిక్ రెటినోపతితో ప్రభావితమవుతారు. దీనికి ఏ ప్రారంభ లక్షణాలూ ఉండవు, 90% రోగులు తమకు డిఆర్ ఉన్నదని గ్రహించరు. వారు తెలుసునే సమయానికి చూపుకు పునరుద్ధరించలేని నష్టం జరిగిపోతుంది. త్వరితంగా నిర్ధారణ మరియు చికిత్స జరిగితే, రోగులలో డయాబిటిక్ రెటినోపతిని స్వల్ప దృష్టి లోపంతో విజయవంతంగా నిర్వహించవచ్చు," అన్నారు డా కీర్తి బెల్లన, విట్రియో రెటినా కన్సల్టెంట్, జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ.

మధుమేహం కంటిని అనేక విధాలుగా ప్రభావితం చేస్తుంది. రెటినా (కంటి అంతర్భాగంలో భర్తీ చేయలేని కంటిభాగం) అనబడే కంటి వెనుక భాగాన్ని అది ప్రభావితం చేసినప్పుడు, దానిని డయాబిటిక్ రెటినోపతి అంటారు. డయాబిటిక్ రెటినోపతివలన రోగులు చూపు కోల్పవడానికి అత్యంత సాధారణ కారణం రెటినా కేంద్రభాగంలో వాపు రావడం (డయాబిటిక్ మాక్యులర్ ఎడీమా). రెండవ సాధారణ కారణం కంటి కుహరంలోపల రక్తస్రావం (విట్రియస్ హెమరేజ్) జరగడం.

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, విశాఖపట్నంలో అందుబాటులో ఉన్న డయాబిటిక్రెటినోపతి సేవలు:

విశాఖపట్నంలోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ జిఎంఆర్వి ప్రాంగణంలో డయాబిటిక్రెటినోపతి నిర్వహణకై సమగ్ర మరియు సంపూర్ణ సంరక్షణను అందిస్తున్న అనుభవజ్ఞులైన, ప్రత్యేక డాక్టర్ల బృందంచే నిర్వహించబడుతున్న ఒక అత్యాధునిక రెటినా సౌకర్యం ఉన్నది.

పిఠాపురం పోలీసులు తీరు ప్రశ్నార్థకం?

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో పిఠాపురం నియోజకవర్గానికి ఒక ప్రత్యేక స్థానముంది. అలాంటి నియోజకవర్గంలో పోలీసులు నిత్యం ఏదో ఓ వివాదంలో ఉండటం చూసేవారికి ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ప్రస్తుత బాధ్యతలు నిర్వహిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ వివాదాలకి ప్రధాన కేంద్రబిందువు అవ్వడం మరింత వివాదాలకి తావిస్తుంది. అక్రమ కేసులు బనాయించడం ప్రధాన కారణమని.పోలీస్ అధికారులు రాజకీయ నాయకులుకు అండదండలు ఉన్న వారికి ప్రధానంగా కొమ్ముకాస్తున్నారని వ్యవస్థ ప్రధాన కేంద్రంగా కాకుండా వ్యక్తులే ప్రధానంగా పనిచేస్తూ ఉన్నారని ఒక వర్గం వారికి అయితే తమ శాయశక్తులా వారే తామై ప్రవర్తిస్తున్నటు వీరు తీరు ఉంటుంది అన్న విమర్శలు అయితే ఉన్నాయి. న్యాయం తమవైపు ఉన్నప్పటికీ పోలీస్ స్టేషన్ కి వెళ్లడానికి కూడా కొందరు భయపడే స్థితిలో ఉన్నారని, ప్రచారానికి ఇచ్చే ప్రాముఖ్యతను పిఠాపురం నియోజకవర్గంలో శాంతిభద్రతలను పరిరక్షించడానికి పోలీసు వ్యవస్థ కృషి చేస్తే ప్రజలు అభినందిస్తున్నారని, ఫ్రెండ్లీ పోలీస్ అనే పదాలు నోటితో చెప్పి ప్రచారం చేస్తే సరిపోదని దాన్ని వ్యవస్థలోని చూపించాలని కొందరైతే బహిరంగంగా విమర్శించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ మధ్య కాలంలో జరిగిన కొన్ని సంఘటనలు అయితే తమను తాము ఎంత రక్షించుకున్నారో చూసేవారికి విషయం స్పష్టంగా అర్థం అవుతున్నాయి.మరొకసారి దసరా సంబరాల్లో పోలీసు వ్యవస్థ తీరు తేలిపోయింది.ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న పిఠాపురంలో అళ్లిల నృత్యాల మరిన్ని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పై అధికారులు పిఠాపురం నియోజకవర్గం పై తమ దృష్టి సారిస్తే బాగుంటుందని ప్రజలు అయితే అభిప్రాయపడుతున్నారు.ఈ నియోజకవర్గం నుండి గతంలోని అవినీతి ఆరోపణలుపై సస్పెండ్యు, గురైన అధికారులు ఉన్నారు అయినా ప్రస్తుత అధికారుల్లో ఏమాత్రం మార్పు రాకపోవడంతో పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ కోణంలోనే కొందరు పై అక్రమ కేసులు వారు పోరాడినప్పటికీ అధికారుల ముందు వారి శక్తి సరిపోక కుటుంబాలతో చింతిస్తున్న వారు కూడా ఉన్నారని వ్యవస్థలో వర్గానికి కాపు కాయడం కాకుండా వ్యవస్థను పరిరక్షించే విధంగా ఉంటే ఎవరైనా సరే ప్రజల యొక్క అభినందనలు తప్పకుండా పొందగలరు అని పలువురు అంటున్నారు. ఒకసారి పిఠాపురం నియోజకవర్గంలో పోలీసులు యొక్క విధివిధానాలను పరిశీలించినట్లయితే చేబ్రోలులో ఇటీవల చోటు చేసుకున్న వివాదం గానీ, దసరాలో చోటుచేసుకున్న యువకుల కత్తిపోట్లు, అళ్లిల నృత్యాలు అక్రమ నాటు సారా ఏరులై పారుతున్నప్పటికీ తమ శక్తి సామర్థ్యాలతో వాటిని మరొక విధంగా సమర్థించుకుంటూ కేసులు కట్టాయి అన్న విధంగా తమన కాపాడుకున్నప్పటికీ వాస్తవాలు ఏంటి అన్నది ప్రజలకు కలలంకషంగా తెలుసు ఈ మధ్యకాలలలో అమీనాబాద్ లో జరిగిన ఒక పేలుడు సంచలనానికి గురిచేరిగా దానిపై సమాచారాలను కూడా పోలీసులు ఆడియో రూపం ఒకలాగా వీడియో రూపంలో ఒకలాగ అందించడం ప్రధానంగా దానికి సంబంధించిన వ్యక్తుల ద్వారా వీడియో విడుదల చేయడం అది చూస్తున్న వారికే పలు అనుమానాలు రావడంమే కాకుండా మీడియాలో వచ్చిన కథనాలకు వీరు ఇచ్చిన సమాచారానికి పొంతన లేకపోవడం అక్కడ వాస్తవ పరిస్థితి వేరుగా ఉండడం వీరు అందించిన సమాచారం మరో విధంగా ఉండటంతోనే మరొకసారి పిఠాపురం నియోజకవర్గంలోని పోలీసు తీరుపై రకరకాల అనుమానాలు అయితే కలుగుతున్నాయి.వీరు అందించిన సమాచారం అందర్నీ తప్పుదారి పట్టిస్తున్నారని, మీడియా సైతం తమదైన శైలిలో స్పందిస్తూనే ఉన్నది. విమర్శలకి తావు ఇవ్వకుండా వాస్తవమైన సమాచారం ప్రజలకు అందించాలని కోరుకుంటున్నారు. మీడియా సైతం ఆశ్చర్యపోయే విధంగా అధికారులు యొక్క రాజకీయ నాయకుల యొక్క అండదండలో పిఠాపురం నియోజకవర్గంలోని ఈ అధికారికి పై పై అధికారులకు వాత్సల్యం ఏంటన్న విషయం ఎవరికీ అర్థం కాకపోవడం మరొక కోణంగా ఉంది, ఇప్పటికైనా తమ తీరును మార్చుకొని ప్రజలకు వాస్తవాలను అందించగలరని కోరుకుంటున్నారు. ఇప్పటి వరకు ఇలాంటి సంఘటనలను పిఠాపురం నియోజకవర్గ యితే , ఎప్పుడు జరగలేదు ఇప్పటికైనా వారిని ప్రశ్నించుకుని వారు తీరు ఏ విధంగా ఉన్నది గమనించుకుంటే మంచిగా ఉంటుందని పలువురైతే అభిప్రాయపడుతున్నారు. గతంలోని అమీనాబాద్ పరిసర ప్రాంతాల్లో , మందు గుండు సామాగ్రి తయారీ కేంద్రాలు పేలుపోవడం పలువురు మరణించడం వంటి సంఘటన జరిగినది ఇది దీపావళి పండుగ ఫీజన్ కాబట్టి ఆ యొక్క కోణంలో పోలీసులు పేలుడు సంఘటన కూడా ఆలోచించవలసిన అవసరం ఉంటుందని అది చెత్తకుప్పా లేక మరి ఏమన్నా పలుమాన అనుమానాలు అయితే ప్రజల్లో ఉన్నాయి ఈ ఘటన యొక్క వాస్తవాన్ని ప్రజలకు అందించాలని కోరుకుంటున్నారు.

రైతు భరోసా కేంద్రం సీఎం మానసపుత్రిక

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గ్రామ సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు ముఖ్యమంత్రి మానస పుత్రికలని శుక్రవారం రైతు పరిశోధన కేంద్రంలో ఏపీ రాష్ట్ర వ్యవసాయ మిషన్ ఏర్పాటుచేసిన వ్యవసాయ అనుబంధ రంగాల భాగస్వామ్య పక్షాల ముఖాముఖి చర్చలో రాష్ట్ర వ్యవసాయ మిషన్ ఎంవిఎస్ నాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ఎల్లవుడూ రైతుల అభివృద్ధి సంక్షేమం గురించే ఆలోచిస్తారని, సచివాల్లో అందించే ఆర్థిక సహాయం ఎక్కువగా సన్నకారు రైతులు రైతు కూలీలకే లాభం కలుగుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం రైతుల సమస్యలు తెలుసుకునేందుకు ముఖాముఖి కార్యక్రమాలు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతు కుటుంబాలకు పథకాల ద్వారా ఇచ్చే సొమ్మును వారి ఆర్థిక అవసరాలకు ఉపయోగించు కోవాలన్నారు. వ్యవసాయం ఎక్కువగా ప్రకృతి పైనే ఆధారపడి ఉంటుందని అందుకనే వాతావరణ పరిస్థితులు భూసారం అను సరించి లాభదాయకమైన పంటలనే వేయాలని రైతులకు సూచించారు. శాస్త్రజ్ఞుల సలహాలను పాటిస్తూ విత్తనాలు ఎరువులు వాడాలన్నారు. రైతులు మోసం ఎరుగని వారని వారికి అధికారులు తమ పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. కేవలం వరి, చెరకు వ్యవసాయం పైనే ఆధారపడకుండా అనుబంధ పరిశ్రమలైన పశుపోషణ కోళ్ళ పెంపకం తృణధాన్యాలు కూరగాయల పెంపకం ద్వారా స్వయం సమృద్ధి సాధించాలన్నారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న రుణాలు సబ్సిడీలు యంత్ర పరికరాలు సరఫరా మొదలైన వాటిపై పూర్తి అవగాహన కలిగించు కోవాలి అన్నారు. రైతు పరిస్థితి బాగా లేదని కాని వ్యవసాయం సంక్లిష్టంలో లేదని చెప్పారు. దేశంలో 140 కోట్ల మందికి 300 లక్షల టన్నులు ఆహార్యత్పత్తి జరుగుతుందని తెలిపారు. వివిధ సంక్షేమ పథకాలు రైతుల అభివృద్ధి పథకాలు సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు మొదలైన సంక్షేమ పథకాల ఏర్పాటుకు దేశం మొత్తం మన రాష్ట్రం వైపు చూస్తాందన్నారు.

జిల్లా కలెక్టర్ రవి పట్టం శెట్టి మాట్లాడుతూ రైతు సమస్యలను తెలుసుకొని వాటికి పరిష్కార మార్గం చూపేందుకే ఈ సమావేశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖాముఖిలో రైతులు తమ సమస్యలను చెబుతూనే వీలైన పరిష్కారం కూడా సూచించాలన్నారు. క్షేత్ర పర్యటనల్లో నే విధానపరమైన పరిష్కారం లభిస్తుందన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటు ద్వారా రాకుకు ఎంతో మేలు జరిగిందన్నారు. చిన్న చిన్న విషయాలు కూడా పరిష్కరించ గలుగుతున్నామని చెప్పారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశాల్లో చాలా సమస్యలను పరిష్కారిస్తున్నట్లు చెప్పారు.

అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి వి సత్యవతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రైతుల సంక్షేమం కొరకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని చెప్పారు. ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాలు ఆగ లేదన్నారు. అనకాపల్లి జిల్లాలో ఎక్కువగా చెరుకు పండించే రైతులు ఉన్నారని జిల్లాలో గల 4 చక్కెర కర్మాగారాల ద్వారా నాణ్యమైన పంచదార మందుల తయారీ జరిగేదని ఈ ప్రాంత బెల్లం నాణ్యమైనది గా పేరుగాంచిది అన్నారు.

రూ 3.73 కోట్లతో అనకాపల్లిలో ప్రాసెసింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. బెల్లం అవశ్యకతను రైతుల అభివృద్ధికి ఢిల్లీ స్థాయిలో బెల్లం ప్రమోషన్ కు డీఓఆర్ తయారు చేశామన్నారు. రైతుకు అనుభవమున్న పంటలపైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తుల పైన కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. పర్వాదార భూములలో తృణ ధాన్యాల ఉత్పత్తి ప్రోత్సహిస్తున్న ట్లు తెలిపారు.

జిల్లాకు చెందిన రైతులు సుబ్బరాయ పర్వ, సిహెచ్. సన్యాసి పాత్రుడు, నగేష, రాంబాబు, అప్పలనాయుడు, పీలా బుజ్జి, చిరికి సత్యనారాయణ, కాంట్రేగుల వెంకట నారాయణ, సుబ్రమణ్యం తదితరులు రైతుల సమస్యలను తెలియజేసి పరిష్కరించ వలసిందిగా కోరారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు చిక్కాల రామారావు, డిసిసిబి చైర్పర్సన్ చింతకాయ అనిత రాష్ట్ర వ్యవసాయ మిషన్ సభ్యులు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి లీలావతి, హార్టికల్చర్ అధికారి ప్రభాకర్ రావు, మత్స్య శాఖ డిడి లక్ష్మణరావు, ఇతర అధికారులు శాస్త్రవేత్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానవాపి శివలింగం కార్బన్ డేటింగ్‌పై వారణాసి కోర్టు తీర్పు

వారణాసి : ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో ఉన్న జ్ఞానవాపి శివలింగం కాలాన్ని కార్బన్ డేటింగ్ ద్వారా నిర్ధరించాలని దాఖలైన పిటిషన్‌ను జిల్లా కోర్టు తోసిపుచ్చింది. ఇక్కడి మసీదు ప్రాంగణంలో కనిపించిన శివలింగం వంటి నిర్మాణానికి కార్బన్ డేటింగ్ లేదా ఏదైనా ఇతర సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్ చేయించాలని పిటిషనర్ కోరారు.

శివలింగం వంటి నిర్మాణాన్ని యథాతథంగా కొనసాగించాలని కోర్టు ఆదేశించిందని పిటిషనర్ తరపు న్యాయవాది తెలిపారు. ఈ శివలింగానికి కార్బన్ డేటింగ్ చేయించాలన్న వాదనను ముస్లిం పక్షాలు అభ్యంతరం చెప్పిన సంగతి తెలిసిందే. కార్బన్ డేటింగ్ ఆచరణ సాధ్యం కాదని అంజుమన్ ఇంతెజామియా మసీదు కమిటీ వాదించింది. రాయికి కార్బన్ డేటింగ్ చేయడం సాధ్యం కాదని పేర్కొంది. రాయి అంటే అర్గానిక్ పదార్థం కాదని తెలిపింది.

శనివారం 15-10-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
ఆశ్వీయుజ మాసం

తిథి : షష్ఠి పూర్తి
నక్షత్రం : మృగశిర రా. 11.23
వర్జ్యం : లేదు

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం విశాఖ నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607

విశాఖ గర్జనకు ఎంప్లాయిస్ తరలి రావాలి

అధ్యక్షులు సేనాపతి వెంకటేష్

అరిలోవ, (విశాఖ సమాచారమ్): ఈ నెల 15 న లక్ష మందితో విశాఖ ఎర్రమట్టి బిల్డింగ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి బీచ్ రోడ్డు వరకు జరుగునున్న విశాఖ గర్జనకు ప్రజా రవాణా శాఖ ఎంప్లాయిస్ అందరూ తరలి రావాలని వైఎస్ఆర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు సేనాపతి వెంకటేష్ కోరారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ జేపీసీ తల పెట్టిన మూడు రాజధానుల వికేంద్రీ కరణ ర్యాలీకి ఆర్టీసీ వైఎస్ఆర్ ఎంప్లా యిస్ ఫెడరేషన్ పూర్తి మద్దతు తెలుపుతుందని అధ్యక్షుడు సేనాపతి వెంకటేష్, ఫెడరేషన్ కార్యదర్శి ఏ.వి.ఎస్ నారా యణ అన్నారు. శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఎన్నికల్లో ఇచ్చిన మాటలకు కట్టుబడి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దే అని అన్నారు . ఆర్టీసీని అన్ని విధాలుగా ఆదుకుంటుందని ముఖ్యమంత్రికి ధన్య వాదాలు తెలిపారు. మూడు రాజధాని లపై ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకు న్నారని ఆంధ్రప్రదేశ్లో ఉన్న మూడు రాజధా నులు సమాన అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో మూడు రాజధానుల బిల్లు తీసుకురావడం జరుగుతుందని అన్నారు. అందుకోసం విశాఖ గర్జనను విజయవంతం చేయాలని కోరారు.

తెలంగాణ-ఆంధ్ర మధ్య ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి!

న్యూఢిల్లీ: భారతదేశంలోనే మొట్టమొదటి ఐకానిక్ కేబుల్ కమ్ సస్పెన్షన్ బ్రిడ్జిని తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ నడుమ నిర్మించబోతున్నారు. కృష్ణ నదిపై రూ.1,082.56 కోట్ల అంచనా వ్యయంతో 30 నెలల్లోనే దీనిని పూర్తిచేసేందుకు అమోదముద్ర వేసినట్లు కేంద్ర రోడ్డురవాణా, హైవేల మంత్రి నితిన్ గడ్కరీ ట్విటర్‌లో ప్రకటించారు. "ప్రగతి కా హైవే" అనే హ్యాష్ ట్యాగ్‌తో ఆయన ఈ ట్వీట్ చేయడం గమనార్హం. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా-కర్నూలు జిల్లా మధ్య సామీప్యత పద్ద ఇది నిర్మితం కానుంది. ఇది పూర్తయితే ప్రపంచంలో రెండోది.. దేశంలో మొదటిది అవుతుందని.. హైదరాబాద్ నుంచి తిరుపతికి ప్రయాణ దూరం సుమారు 80 కిలోమీటర్లు తగ్గుతుందని గడ్కరీ తెలిపారు. దీనికి తెలంగాణ వైపు లలితా సోమేశ్వరస్వామి ఆలయం, ఆంధ్ర వైపు సంగమేశ్వర స్వామి ఆలయం ఉంటాయని.. వంతెన చుట్టూ శ్రీశైలం జలాశయం, నల్లమల అడవులు, ఎత్తైన కొండలతో ప్రకృతి రమణీయంగా ఉంటుందన్నారు. ఈ వంతెనపై పాదచారులు నడిచేందుకు పెడవైన గ్లాస్ వాకవే ఉంటుందన్నారు. తెలంగాణలోని కొల్లాపూర్ నుంచి ఏపీకి నేరుగా వెళ్లాలంటే పడవలో ప్రయాణించాల్సిందే. రోడ్డు మార్గంలో వెళ్లాలంటే దాదాపు 100 కిలోమీటర్లు అవుతుంది. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ నుంచి కడప, చిత్తూరు, తిరుపతి వెళ్లేవారు కర్నూలు మీదుగా వెళ్లాల్సిన అవసరం ఉండదు.

నూకాంబికను దర్శించుకున్న కేంద్రమంత్రి మురళీధరన్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయిన శ్రీ నూకంబిక అమ్మవారిని శుక్రవారం కేంద్రమంత్రి మురళీధరన్ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ముందుగా ఆలయానికి చచ్చిన ఆయనకు వైసీపీ పార్లమెంట్ పార్టీ పరిశీలకులు దాడి రత్నాకర్, దాడి బైపిర్ ఘనంగా స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వాదం చేసి అమ్మవారి చిత్రపటాన్ని ఆయనకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో. బిజెపి జిల్లా అధ్యక్షులు. జి వెంకట సత్యనారాయణ, సాగి కాళి విశ్వనాథరాజు, పరమేశ్వరరావు, దదరం నాగేశ్వరరావు, కుర్రి రామకృష్ణ, కొణతాల భాస్కరరావు, మళ్ల రాజా, కోరుబిల్లి పరి, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్. బుద్ధ మహాలక్ష్మి నగేష్, భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

శనివారం 15-10-2022

మనము ఎప్పటికీ సమాధాన పడము

మనమంతా అంతులేని ప్రశ్నలతో మదన పడుతున్నాము.

ఆ జ్ఞాపకాలతోనే మనస్సును నింపుకుని మరిన్ని ప్రశ్నలను పదిలపరుచుకుంటున్నాము.

దీనికి కారణం అంగీకరించలేని స్వభావ తత్వమే. ఎందుకు అంగీకరించలేకపోతున్నా మంటే ఇది సరికాదు అనే వాదించే లక్షణమే.

ఈ లక్షణమే మీ స్వభావం.

మీ స్వభావంలో మార్పుకోసం మీరు సాధనతోనో తపస్సులతోనో తృప్తి పడదామనుకుంటున్నారు.

కానీ మీస్వభావాన్నీ మీరు అర్థం చేసుకోవడం లేదు.

మీస్వభావం యొక్క మూలములోనికి మీరు దృష్టిని సారించడం లేదు.

మీ ఇబ్బందిని మీరు గుర్తించనంత వరకూ మీరు ప్రశ్నగానే మిగిలిపోతారు.

మీరు ఎన్నటికీ సమాధానపడరు.

మీరు సమాధానపడితేనే కదా మీరెవరో మీకు తెలిసేది

కర్ణుడి రథచక్రం భూమిలో ఇరుక్కుపోవడంతో రథం దిగి దాన్ని సరిచేయడం ప్రారంభించాడు. ఆ సమయంలో అతడు ఆయుధాలు లేకుండా ఉన్నాడు... శ్రీకృష్ణుడు వెంటనే కర్ణుని బాణంతో చంపమని అర్జునుని ఆదేశించాడు.

భగవంతుని ఆజ్ఞను పాటించిన అర్జునుడు కర్ణుని లక్ష్యంగా చేసుకుని ఒకదాని తర్వాత ఒకటి బాణాలు ప్రయోగించాడు. కర్ణుడు నేలపై పడిపోయాడు.

మరణానికి ముందు నేలమీద పడిన కర్ణుడు శ్రీకృష్ణుడిని ఇలా అడిగాడు, "నీవేనా ప్రభూ ఇలా చేసింది ? ఇది నీ న్యాయమైన నిర్ణయమేనా! నిరాయుధుడిని చంపమని ఆజ్ఞ ఇచ్చావా?

సచ్చిదానందమయుడైన శ్రీకృష్ణుడు చిరునవ్వు నవ్వి, "అర్జునుని కొడుకు అభిమన్యుడు కూడా చక్రవ్యూహంలో నిరాయుధుడై ఉన్నాడు, అందరూ కలిసి నిర్దాక్షిణ్యంగా అతన్ని చంపినప్పుడు, అందులో నువ్వు కూడా ఉన్నావు. అప్పుడు నీ జ్ఞానం ఎక్కడ ఉంది? ఇది కర్మ ప్రతిఫలం. ఇదే న్యాయం. ."

ఆలోచనాత్మకంగా పని చేయండి. ఒకరి బలహీనతను ఉపయోగించుకోకండి. అదే కర్మ భవిష్యత్తులో మీ కోసం వేచి ఉంటుంది మరియు అది మీకు దాని ప్రతిఫలాన్ని ఇస్తుంది.

ఎన్నో ఎన్నెన్నో నోములు, వ్రతాలు, పూజలు, యాత్రలు, ధ్యానాలు, నదీ స్నానాలు చేసినవారికి అనుకూలమైన ఫలితాలు వస్తున్నాయంటే నమ్మకం, విశ్వాసంతో దృఢమైన సంకల్పం ద్వారా మాత్రమే జరుగుతాయనే సత్యాన్ని తెలుసుకొని ఉండాలి.... ఇక్కడ సంకల్పం అంటే ఎవరికి అర్థం కాని బ్రహ్మ పదార్థం కాదు... యద్భావం తద్భవతి అని గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన అధ్యాత్మిక సత్యాలు తెలుసుకోవాలి. సరైన పూజా, యాత్రా, ప్రార్థన, ధ్యానం చేయకుంటే సరైన ఫలితాలు రావు గాక రావు.

సరైన సాధన చేయకుండా సరైన ఫలితాలు రావు... అనగా నాడీ మండలం శుద్ధి కాదు, నాడీ మండలం శుద్ధి కాకుండా చెడు కర్మలు దగ్ధం కావు, చెడు కర్మలు దగ్ధం కాకుండా ఏ ఒక్క చిన్న సమస్యకూ కూడా పరిష్కారం దొరకదు... సమస్యలు పరిష్కారం కాకపోతే ఆందోళనలు, భయాలు, కోప తాపాలు కామన్... ఎంతో కొంత మంచి జరుగుతుంది అనుకుంటే అది చేసుకున్న మంచి కర్మల ఫలితాలు మాత్రమే...

చెప్పడం వేరు, చేయడం వేరు,ఆలోచనలు ఒక ఎత్తు అయితే ఆచరించడం మరొక ఎత్తు.

భూ కబ్జాదారుల నుండి విశాఖను ప్రజలే కాపాడుకోవాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం రాజధాని పేరుతో వైసిపి పాలకవర్గం పరునుగా భూ కబ్జాలకు పాల్పడుతున్నది. భూ కబ్జాదారుల నుండి విశాఖను ప్రజలే కాపాడుకోవాలని విశాఖప్రజలకు సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

శుక్రవారం విశాఖపట్నం కలెక్టర్ ఆఫీస్ వద్ద భూ కుంభకోణాలపై సిపిఐఎం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో వి.శ్రీనివాసరావు ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడుతూ విశాఖపట్నం రాజధానిగా చేసి అభివృద్ధి చేస్తామని వైసిపి పాలకవర్గం చెబుతున్నది. విశాఖపట్నం అభివృద్ధి అంటే ప్రభుత్వ భూములను కబ్జాలు చేయడమేనే మీ అభివృద్ధి అని సూటిగా ప్రశ్నించారు. విశాఖపట్నంలో వేల కోట్ల రూపాయలు విలువచేసే ఋషికొండ, దసపల్లా, దబ్బంద, కుసులవాడ ప్రాంతాల్లో ఉన్న వందల ఎకరాల భూములు కబ్జాకు గురయ్యాయి. రోజు పత్రికల్లో, మీడియాల్లో కథనాలు వస్తున్నా ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ప్రభుత్వ పెద్దలే భూ కబ్జాదారులకు సహకరించడాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. కబ్జాలో ఉన్న భూములు కూడా 22ఎలో ఉంటే దాన్ని మినహాయించి వారికి వెసులుబాటు కల్పించడం సరైందికాదు. కోర్టు తీర్పులు పేరుతో భూములు కట్టబెట్టాలని చూస్తే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికే స్టీల్‌ప్లాంట్‌ను, గంగవరం పోర్టును అధానీ, మిట్టల్, పోస్కో కంపెనీలకు అమ్మేయడానికి కేంద్రం సిద్ధపడితే దాన్ని అడ్డుకోలేని పరిస్థితిలో వుందని విమర్శించారు. నేడు ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ పోరాడుతుంద తప్పా పాలక, ప్రతిపక్షపార్టీలు మెతగ్గా వ్యవహరిస్తున్నాయన్నారు. అమూల్ డెయిరీ కోసం విశాఖ డెయిరీని సైతం మింగేస్తున్నారన్నారన్నారు. చక్కెర ఫ్యాక్టరీ, చిట్టివలస జ్యూట్ మిల్లులు మూతపడితే వాటిని తెరిపించే దానికి తగిన శ్రద్ధ పెట్టడం లేదన్నారు. విశాఖలో అనేక మంది రైతుల భూములు, పట్టణాల్లో ఆవాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటున్న కాలనీలు, ప్రాంతాలను 22ఎలో పెట్టి ప్రజలు అనుభవించకుండా ఈ ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందన్నారు. కానీ అక్రమాలకు పాల్పడే వారిపై అమితమైన ప్రేమ చూపించి 22ఎ నుండి దసపల్లా వంటి భూములను మినహాయించిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పారదర్శకంగా వ్యవహరించాలని, భూ కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సిట్ నివేదికను బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేసారు. లేని పక్షంలో ప్రభుత్వం విధానంపై సిపిఎం ప్రజలను సమీకరించి పోరాటాలు చేస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంఓల సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, కార్యదర్శివర్గ సభ్యులు బి.గంగారావు, ఆర్.కె.ఎస్.వి.కుమార్, బి.పద్మ, బి.ఈశ్వరమ్మ, కె.ఎం.శ్రీనివాస్, బి.జగన్, అనకాపల్లి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, ఆర్.శంకర్, జిల్లా కమిటీ సభ్యులు బి.రమణి, బి.వెంకటరావు, నరేంద్రకుమార్, ఎం.సుబ్బారావు, డి.అప్పలరాజు, పి.పైడిరాజు, ఆర్.లక్ష్మణమూర్తి, యు.ఎస్.ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విపత్తుల నిర్వహణకు సూచనలు సలహాలు ఇవ్వాలి : కమిషనర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విపత్తుల నిర్వహణకు సూచనలు, సలహాలు ఇవ్వాలని జివిఎంసి కమిషనర్ పి. రాజాబాబు, ఎన్డిఆర్ఎఫ్, ఎస్ఆర్ యు ప్రతినిధులుతో తెలిపారు. ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జాతీయ విపత్తుల నివారణ దినోత్సవం ఏర్పాటు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విపత్తులు ఎదుర్కొనేందుకు సూచనలు, సలహాలు ఇవ్వాలని యువిన్జిపి సుభన్ తండన్, ఎ.యు. మాజీ వి.సి. రామకృష్ణ తదితరులు కోరారు. నగరంలో గత విపత్తుల అనుభవాలను దృష్టిలో పుంచుకొని, విపత్తులు సంభవించినప్పుడు ముందుగానే గ్రహించి దాని నివారణ మార్గాలను అన్వేషించి ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించుకోగలిమని, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం వుందని, తద్వారా వైతన్యం ఏర్పడి స్వయం రక్షణ ఏర్పాట్లను అన్వేసించు కోగాలుగుతారని, గతంలో హుదూద్, తిత్లీ లాంటి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొని కొంత వరకు ప్రాణ, ఆస్తి నష్టం తగ్గించుకున్నామని, ఇంత వరకు విపత్తులు సంభవించినప్పుడు ఎస్ఆర్ యు, జివిఎంసి మద్దతుతో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అందుకు యువిన్జిపి విశేషకృషి చేస్తున్నదని కమిషనర్ వివరించారు. అంతే కాకుండా విశాఖపట్నంలో తుఫాన్ హెచ్చరిక కేంద్రం వారు జివిఎంసి లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు వాతావరణ విశేషాలు, తుఫాన్ హెచ్చరికలు అనుసంధానం చేసినట్లయితే ముందుగానే ప్రజలలో అవగాహన కల్పించుటకు వీలుంటుందని వారికి తెలిపారు. అనంతరం సమావేశానికి హాజరైన వివిధ వ్యక్తులూ జాతీయ విపత్తులను ఎదుర్కొనేందుకు వారి వారి సందేశాలు, సూచనలను అందించారు.

ఆశ్రమ పాఠశాలల్లో మెనూ పక్కగా అమలు చేయండి

పాడేరు, (విశాఖ సమాచారమ్): గిరిజన సంక్షమ ఆశ్రమ పాఠశాలలో మెనూ పక్కగా అమలు చేయాలని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సి హెచ్ విజయ ప్రతాప్ రెడ్డి అన్నారు.జిల్లా పర్యటనలో భాగంగా పాడేరు లో స్థానిక నెంబర్ వన్ హాస్టల్, శ్రీకృష్ణ పురం బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. నెంబర్ స్కూల్లో విద్యార్థుల భోజనాలను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీకృష్ణ పురం మెనూ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మెనూ అమలు చేయక ఫిర్యాదు చేస్తే తగినచర్యలు తీసుకుంటామని చెప్పారు. 9490551117 నంబర్ సంచారం తెలియ చేయాలని చెప్పారు. అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు బలవర్ధమైన పోషకాహారం అందించటం జరుగుతుందని అన్నారు. హాస్టల్స్ కు పోర్టిఫైడ్ బియ్యం సరఫరా చెప్పారు. 19 జిల్లాల్లో పర్యటించడం జరిగిందన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా లో ఇరువై ఆరు విసిట్స్ చేశానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిడిజి. కొండలరావు. Atwo రజనీ ఎంఈఓ సరస్వతి పౌరసరఫరాలశాఖ అధికారులు శివ ప్రసాద్,వేణుగోపాల్, శ్రీహరి, జీసీసి డి.ఎం.పార్వతమ్మ తదతరులు పాల్గొన్నారు.

నేడు జరగబోవు విశాఖ గర్జనను విజయవతం చేయండి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): జిపీఎంసి 1వ వార్డ్ లో పి. ఎ. సి. ఎస్. అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వికేంద్రీకరణ కు మద్దతుగా విశాఖ గర్జన కార్యక్రమం శనివారం ఉదయం 9 గం లకు ఎల్. బి. సి. బిల్డింగ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభం కానుంది.మన ఉత్తరాంధ్ర ప్రాంతం అభివృద్ధి చెందాలంటే పరిపాలన రాజధాని విశాఖ కు రావలసిన అవసరం ఎంతయినా ఉందని మన విశాఖ మన రాజదాని అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేల గళం విప్పుదాం - చేయి చేయి కలుపుదాం - అందరం ఒకే తాటిపై నిలుద్దాం - కావాలి కావాలి-మాకు విశాఖ రాజదాని కావాలని ఎలుగెత్తి చాటుదాం - మన ఉత్తరాంధ్ర అభివృద్ధి కై పాటు పడదాం. జిపీఎంసి 1వ వార్డ్ నాయకులు కార్యకర్తలు ప్రతీ ఒక్కరు నేడు ఉదయం 7-00 గం"కు చిట్టివలస బంతాట మైదానం నుంచి బస్సులలో బయలుదేరి విశాఖ గర్జనలో పాల్గొని గర్జన సభను విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రెసిడెంట్. జగుపిళ్ళ ప్రసాద్,ప్రధానకార్యదర్శులు ఉప్పాడ నాగేశ్వరరావు,వెంపాడ రమణ,మాజీ కౌన్సిలర్ జివీ రమణ,ప్రచారకమిటీ అధ్యక్షులు తమ్మిన అశోక్,ఎస్.సి సెల్ అధ్యక్షులు సిమ్మల ప్రసన్న,తమ్మిన నర్సింగ్,కొప్పల కృష్ణ,జిరు క్రిస,గిడుతూరు మురళి,విజయ సారధి,లెంక రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ముప్వల లేని లోటు పార్టీకి తీర్చలేనిది

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగు దేశం పార్టీ జిల్లా కార్యదర్శి, నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు ముప్వల అప్పలనాయుడు అకాల మరణానికి చింతిస్తూ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయం లో మాజీ శాసనమండలి సభ్యులు పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్ ఘన జి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి క్రమశిక్షణ గల కార్యకర్తగా పార్టీ అవిర్భావం నుండి అంకితభావంతో పనిచేసి వారి గ్రామంలో మంచి పేరు తెచ్చుకొని పార్టీకి బలమైన వ్యక్తిగా ఎదిగాడు. అదేవిధంగా యాదవ కుల సంక్షేమ కార్యక్రమాల్లో శక్తి వంచన లేకుండా కృషి చేశారని అన్నారు. ఆయన లేని లోటు యాదవ కులానికి, పార్టీకి పూడ్చలేనిదని జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు బోడి వెంకట్రావు గురించి ప్రసంగించి భావోద్వేగం చెందారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేగుల సత్యనారాయణ కొట్ని రామకృష్ణ బొడ్డేడ మురళి కుప్పిలి జగన్మోహన్ రావు బుద్ధ మహాలక్ష్మి నాయుడు దొడ్డి జగదీశ్వరరావు కఱి మల్లేశ్వరరావు కఱి శివన్నారాయణ పీలా శ్యామ్ విల్లూరి రమణబాబు విల్లూరి సత్తిబాబు బుద్ధ విశ్వనాథం బుద్ధ భువనేశ్వరరావు పెంటకోట శివరాం దాడి శ్రీనాథ్ గుర్రాల వాసు పెంటకోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బీచ్‌రోడ్‌లో అనధికార లేఅవుట్లు : గంటా నూకరాజు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): వర్షం పడిందంటే చాలు బీచ్ రోడ్డు అస్వవ్యస్తంగా తయారవడంతో వాహనదారులు నానా తంటాలు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు.

బీచ్ రోడ్డులో ఎక్కడ చూసినా అనధికారిక లే ఔట్లే కనిపిస్తున్నాయని, అధికారులు బిల్డర్లతో కుమ్మక్కవడంతో ఇలాంటి పరిస్థితులు దాపురించాయని గంటా నూకరాజు, 4వ వార్డు కార్పొరేటర్ దౌలపల్లి ఏడుకొండలు అన్నారు. బీచ్ రోడ్డులో మట్టి చేరిందని తెలుసుకొని వెంటనే వెళ్లి ఇద్దరు నాయకులు ఆధ్వర్యంలో క్లియర్ చేసారు. గతంలో ఎంత పెద్ద వర్షం పడినా సముద్రంలో కలిసేదని, దీని కారణంగా ఎటువంటి ఇబ్బందులు ఉండేవి కావని అన్నారు. కానీ నేడు బీచ్ రోడ్డులో ఆ పరిస్థితి లేదని గంటా నూకరాజు వాపోయారు. లే ఔట్లు వేసిన వర్షం నీరు వెళ్ళడానికి అనుకూలంగా లేకుండా ఉండేటప్పుడు అధికారులు ఎలా అనుమతులు ఇస్తారని ప్రశ్నించారు. నేడు ఇంత చిన్న వర్షానికే బీచ్ రోడ్డు అంతా మట్టితో నిండిపోయి ఉందని, రానురాను రోజుల్లో ఇంకా పెద్ద వర్షాలు, తుఫానులు వచ్చేటప్పుడు ఎటువంటి పరిస్థితి బీచ్ రోడ్డులో ఉంటుందో అర్థం చేసుకోవాలని అన్నారు. లే ఔట్లు మీదుగా మట్టి రావడం నేటి ఈ పరిస్థితికి కారణమని అన్నారు. దయచేసి అధికారులు ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని గంటా నూకరాజు కోరారు. ఎవరైనా లే ఔట్లు వేసేటప్పుడు పై నుండి వచ్చే వర్షం నీరు వెళ్ళడానికి మార్గం ఉందో లేదో స్టడీ చేయాలని, అలా ఉన్నప్పుడే వాటికి అనుమతులు ఇవ్వాలని అన్నారు. గెడ్డలను పూడ్చి అనదికారికంగా లేవుట్లు వేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతేకాని కమీషన్ల కోసం కక్కుర్తి పడి ప్రజా జీవనానికి ఇబ్బందులు కలిగే విధంగా చేయొద్దని గంటా నూకరాజు అధికారులకు విజ్ఞప్తి చేసారు. రోడ్డుమీదకు వచ్చిన మట్టిని తొలగించడంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డింగి సత్యనారాయణ, గంటా చిన్న, వాసువల్లి వంశీ తదితరులు ఉన్నారు.

జిల్లాలో ధాన్యం కొనుగోలు పక్కాగా జరగాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ధాన్యం సేకరణ ఎటువంటి ఫిర్యాదులు లేకుండా పక్కగా జరగాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి అధికారులను, మిల్లర్లను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని రైస్ మిల్లర్ల తో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సేకరణకు అవసరమైన బస్తాలను ముందుగా సిద్ధం చేసుకోవాలన్నారు. సేకరించిన ధాన్యాన్ని ఎటువంటి కత్రీ లేకుండా ఆడించాలని తనిఖీలో ఎక్కడైనా కత్రీ జరిగినట్లు గుర్తిస్తే క్రిమినల్ కేసులు తప్పవన్నారు. రైతు భరోసా కేంద్రాలు నుంచి పరీక్షించిన ధాన్యాన్ని ఎటువంటి అభ్యంతరాలు లేకుండా కొనుగోలు చేయాలన్నారు. బ్యాంకు గ్యారెంటీ 67 శాతం వరకు ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల డి ఎం శ్రీలత, జిల్లా పౌరసరఫరాల అధికారి కె వి ఎస్ ఎన్ ప్రసాద్, జిల్లాలోని మిల్లర్లు పాల్గొన్నారు.

భోజనం చివరిలో మజ్జిగ మరియు పెరుగు తప్పనిసరి

పూర్వం మన ఋషులు చెప్పిన అనేక వ్యవస్థలు, అలవాట్లు ఉన్నాయి. ఇప్పటి తరంలో చాలా మంది దీనిని మూఢనమ్మకంగా తృణీకరించారు. కానీ వాస్తవం ఏమిటంటే, ఈ నమ్మకాలలో చాలా వరకు సైన్స్‌కు సంబంధించిన వాస్తవాలు ఉన్నాయి.

మజ్జిగ ఒకప్పటి తరానికి అనివార్యమైన అలవాటు. ముఖ్యంగా భోజనం ముగిశాక కాస్త మజ్జిగ వేసుకోవడం చాలా మందికి అలవాటు. ఉరోజుల్లో భోజనంలో చివర్లో మజ్జిగ వేసుకునే అలవాటు చాలా మందికి లేదనే చెప్పాలి.

మజ్జిగ మరియు పెరుగు రెండూ కేవలం రుచి కంటే ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. పాలవిరుగుడు మరియు పెరుగు రెండూ కాల్షియం మరియు ప్రోటీన్‌తో సహా అనేక విటమిన్లు మరియు ఖనిజాలకు మూలం. శరీరాన్ని త్వరగా చల్లబరుస్తుంది ఏదైనా.

భోజనం ముగిశాక మజ్జిగ కలుపుకుంటే రుచి, తృప్తి కోసం మాత్రమే కాదు, దాని వెనుక ఆరోగ్యపరమైన వాస్తవాలు ఉన్నాయనేది వాస్తవం.

శరీరంలో యాసిడ్-అల్కలీన్ బ్యాలెన్స్ : భోజనం ముగిశాక మజ్జిగ కలుపుకోవడం వల్ల శరీరంలోని యాసిడ్-అల్కలీన్ బ్యాలెన్స్ అంటే శరీరంలోని pH స్థాయిని సమతుల్యంగా ఉంచుతుంది. పొట్టలో ఎసిడిటీ వల్ల కడుపు నొప్పి వస్తుంది. గ్యాస్, అసిడిటీ సమస్యలు, విరేచనాలు ఉంటాయి. పాలవిరుగుడు కడుపు యొక్క ఆమ్లతను ఆల్కలీన్‌గా మారుస్తుంది. ఇలా చేయడం వల్ల కడుపులో అసౌకర్యం తొలగిపోతుంది. కడుపు pH సమతుల్యతను సాధిస్తుంది. జీర్ణ సమస్యలు రాకుండా ఉండాలంటే భోజనం ముగిశాక మజ్జిగ తీసుకోవడం చాలా మంచిది. కడుపుని చల్లబరచడానికి ఇది ఉత్తమ మార్గం.

వేడి నీటిలో : ముఖ్యంగా భోజనంలో మజ్జిగ లేదా పెరుగును ఇలా చేర్చేటప్పుడు గుర్తుంచుకోవాల్సిన మరో విషయం ఉంది. వేడి పాలలో మజ్జిగ పోయకూడదు. చెప్పాలంటే అది విషంతో సమానంగా ఉండాలి. వెచ్చని పాలు లేదా పెరుగుకు జోడించినప్పుడు ఇది కీటోన్ శరీరాలను ఉత్పత్తి చేస్తుంది. ఇది శరీరానికి హానికరం. వేడి పాలలో మజ్జిగ లేదా పెరుగు వేసి వాసన చూస్తే మనకు అసహ్యకరమైన వాసన వస్తుంది. ఇది కీటోన్ బాడీ వాసన. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. ఈ కారణంగా, చాలా వేడి పాలలో పెరుగు లేదా పెరుగు పోయడం మానుకోండి. దీన్ని వేడి వేడి అన్నంలోకి లేదా చల్లగా ఉండే అన్నంలోకి చేర్చుకోవడం వల్ల ఎలాంటి హాని ఉండదు.

పెరుగులో కొవ్వు : పెరుగులో కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఈ కారణంగా, కొవ్వు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి పెరుగు కంటే మజ్జిగ మంచిది. మజ్జిగ అనేది పెరుగు నుండి తొలగించబడిన కొవ్వు. మజ్జిగ కలిపితే శరీరంలో కొవ్వు వల్ల కలిగే దుష్ప్రభావాలేవీ ఉండవు. మజ్జిగతో కొడ్డిగా అల్లం. కరివేపాకు, ఎర్ర ఉల్లిపాయ, వెల్లుల్లి, జీలకర్ర వేసి తింటే కూడా మంచి ఔషధం. జీర్ణక్రియకు, బరువు తగ్గడానికి ఇది మంచి ఔషధంగా చెప్పుకోవచ్చు. రుచితో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఇందులో ఉన్నాయి.

భోజనం ముగింపులో : భోజనం ముగిశాక మజ్జిగ వేసి తాగడం వల్ల ప్రయోజనం కలుగుతుంది. ఇది ఆహారాన్ని శక్తిగా మార్చడంలో సహాయపడుతుంది. మజ్జిగ ఆహారంలోని విషపదార్థాలను తొలగించడానికి కూడా మంచిది. ఆహారం వల్ల కలిగే జీర్ణ సమస్యలు, గ్యాస్ మరియు అసిడిటీకి కూడా ఇది చాలా సహాయపడుతుంది.

మజ్జిగలో : మజ్జిగలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కాల్షియంతో పాటు, ఇందులో పొటాషియం మరియు విటమిన్ బి 12 కూడా ఉన్నాయి. ఎముకలు మరియు దంతాల పెరుగుదలకు ఇది చాలా అవసరం. యూరినరీ ఇన్ఫెక్షన్‌లను దూరం చేయడానికి దీన్ని రెస్యులర్‌గా తాగండి. ఇందులోని ప్రోబయోటిక్ బ్యాక్టీరియా ద్వారా ఈ ప్రయోజనం లభిస్తుంది. మీ నోటిలో మజ్జిగను స్విస్ చేయడం వల్ల నోటి అల్సర్లు తొలగిపోతాయి. ప్రొటీన్ పుష్కలంగా ఉండటం వల్ల కండరాల ఆరోగ్యానికి కూడా ఇది చాలా ముఖ్యం.

మధుమేహానికి ఆయుర్వేదంతో చికిత్స సాధ్యమే

డయాబెటిక్ అనగానే అంతా హడలిపోతారు. ఎందుకంటే నేటి ఆధునిక వైద్య శాస్త్రంలో షుగర్ వ్యాధి నయం చేయలేనిదిగా పరిగణించబడుతుంది. అయితే, ఆయుర్వేద వైద్య విధానం ద్వారా రోగులకు వైద్యం చేసే వైద్యులు దీనిని పూర్తిగా అంగీకరించరు. ఎందుకంటే ఆయుర్వేదం ప్రకారం, డయాబెటిస్ వ్యాధిని అనేక పద్ధతుల్లో పూర్తిగా నియంత్రించవచ్చు.. అంతే కాదు నయం చేయవచ్చని ప్రాచీన భారతీయ ఆయుర్వేద వైద్యులు అంటున్నారు. ఆహారేషన్లు, యంత్రాలు ఉపయోగించకుండా అద్భుతమైన ఫలితాలను ఇచ్చే ఆయుర్వేద వైద్యంలో ఇటువంటి ప్రక్రియలు ఉండంటున్నారు.

డయాబెటిక్‌ను ఆయుర్వేదంలో మధుమేహం అంటారు. రక్తంలో గ్లూకోజ్ పరిమాణం పెరగడం వల్ల మధుమేహం సమస్య వస్తుందని మనందరికీ తెలుసు. చరక సంహిత, సుశ్రుత సంహితలో మధుమేహానికి చికిత్స గురించి వివరించబడింది. ఈ రెండు ఆయుర్వేద గ్రంథాల్లో ఏం చెప్పబడిందో ఓసారి చూద్దాం. వీటి ద్వారా ఆయుర్వేద చికిత్స ఎలా ఉంటుందో తెలుసుకవచ్చు. దీని ద్వారా మీరు లేదా మీ ప్రియమైనవారిని ఈ చికిత్సతో ఆరోగ్యంగా మారవచ్చు.

శరీరంలోని జీవక్రియ వ్యవస్థలో సమన్వయ వల్ల మధుమేహం అనే వ్యాధి వస్తుందని ఆయుర్వేదంలో చెప్పబడింది. జీవక్రియ అనేది శరీరంలో ఒక ప్రక్రియ.. ఈ సమయంలో శరీరం వాటి నుంచి శక్తిని పొందేందుకు ఆహారం నుంచి పోషకాలను ఉపయోగిస్తుంది.

జీవక్రియలో ఆటంకం ఏర్పడినప్పుడు.. శరీరంలో ఉన్న ఇన్సులిన్ హార్మోన్ సరిగ్గా పనిచేయడం ఆగిపోతుంది లేదా శరీరం లోపల ఈ హార్మోన్ లేకపోవడం వల్ల రక్తంలో చక్కెర పరిమాణం పెరగడం ప్రారంభమవుతుంది.

ఆయుర్వేద వైద్య విధానంలో అనేక విభిన్న చికిత్సా పద్ధతులు ఉన్నాయి. వీటిని ఉపయోగించి రోగికి జీవక్రియ సరిచేయబడుతుంది. ఆయుర్వేద వైద్య విధానం ద్వారా ప్రత్యేకత ఏంటంటే ఇది వ్యాధిపై కాకుండా వ్యాధికి గల కారణాలను తొలగించడంలో పనిచేస్తుంది. తద్వారా వ్యాధిని మూలం నుంచి తొలగించవచ్చు. రోగి పదే పదే మందులు తీసుకోవలసిన అవసరం లేదు.

ఆయుర్వేదంలో ప్రతి వ్యాధికి మూడు దోషాలలో ఒకటి కారణం అని చెప్పింది. ఈ దోషాలను "వాత, పిత్త, కఫ" అని పిలుస్తారు. ఇది మధుమేహం విషయంలో కూడా వర్తిస్తుంది. కాబట్టి ఈ వ్యాధి రకాన్ని బట్టి వాత ప్రమేహ, పిత్త ప్రమేహ, కఫ ప్రమేహ అని అంటారు.

కఫా పెరగడం వల్ల మధుమేహం వస్తే అది పూర్తిగా నయం అవుతుందని ఆయుర్వేదం చెబుతుంది. ఇది పెరిగిన పిత్త వల్ల సంభవించినట్లయితే.. దానిని నియంత్రించవచ్చు. కానీ వాత తీవ్రత కారణంగా ఇది సంభవిస్తే అది నయం కాని వ్యాధి అని.. అయినప్పటికీ మందులు, ఆహారం, జీవనశైలి ద్వారా రోగి జీవితాన్ని సాధీగా చేయవచ్చని ఆయుర్వేదం ద్వారా చెప్పబడింది.

గుడుచి, అమలకి, నిషా అమలకి, గుడ్మార్, ఫాల్రికాడి క్వాత్, మెంతికూర, కటకఖ్లరిది కషాయ, నిషా కటకడీకాయ్, కరవెల్క.

ఆయుర్వేదం ప్రకారం మధుమేహానికి ప్రధాన కారణాలు..

సరైన ఆహారం లేకపోవడం.. సరైన ఆహారం తీసుకోకపోవడం

పేలవమైన జీవనశైలి అంటే నిద్ర లేమి, తినడం-తాగడం, కూర్చున్నప్పుడు ఎలాంటి అలసత్వం పాటించకపోవడం

శరీరంలో కఫా స్వభావం అభివృద్ధి.

కాలుష్యం ఉన్న ప్రదేశంలో నివసించడం.

శారీరకంగా చురుకుదనం లేకపోవడం

తప్పుడు మందులు దీర్ఘకాలిక వినియోగం

జన్యుపరమైన కారణాల వల్ల కూడా మధుమేహం వస్తుంది.

ఉపయాన్నే ఇవి కలిపిన నీటిని తాగితే.. మధుమేహం, గుండె జబ్బులకు చెక్ పెట్టేసట్లే!

ఆరోగ్యవంతమైన జీవితానికి ఆయుర్వేదం మంచి ఎంపికగా పరిగణిస్తుంటారు. ఆయుర్వేదంలో ఇటువంటి అనేక ఔషధాలు ఎన్నో ప్రస్తావించారు. వీటిని ఉపయోగించడం వలన అనేక రకాల తీవ్రమైన వ్యాధుల ప్రమాదం నుంచి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడతాయి. మీ దినచర్యలో ఆయుర్వేదాన్ని చేర్చుకోవడం వల్ల మంచి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు అంటున్నారు. వేగంగా పెరుగుతున్న మధుమేహం, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో కొన్ని ఇంటి చిట్కాలు ఎంతో ప్రభావవంతంగా ఉన్నాయని అధ్యయనాలలో తేలింది.

ఇందులో ముఖ్యంగా మెంతులు కూడా దివ్య ఔషధంలా పనిచేస్తాయని నిపుణులు అంటున్నారు. ఇది అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది. ముఖ్యంగా మెంతికూర నీటిని తీసుకోవడం అలవాటు చేసుకుంటే, దాని నుంచి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

మీరు ఉదయాన్నే తినే ఆహారం శరీరంపై అనేక ప్రభావాలను చూపుతుంది. ఎందుకంటే ఈ సమయంలో జీర్ణక్రియ, జీవక్రియ రేటు మెరుగ్గా ఉంటుంది. బరువు తగ్గడం నుంచి మధుమేహం, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడం వరకు, మెంతి నీటిని తీసుకోవడం వలన మీరు ప్రయోజనాలను పొందవచ్చు. ఇది కాకుండా, మెంతులు అనేక రకాల విటమిన్లు, ఖనిజాలను కలిగి ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి.

అధిక బరువును తగ్గించడంలో.. అధిక బరువు సమస్యతో ఇబ్బంది పడుతుంటే, అందులో మెంతికూర నీటిని తీసుకోవడం వల్ల మీకు ప్రయోజనాలు లభిస్తాయి. మెంతి నీటి వినియోగం జీర్ణక్రియను ప్రోత్సహించడంలో, జీవక్రియను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. ఇది బరువు తగ్గడంలో ప్రయోజనం పొందవచ్చని తెలుస్తోంది. మెంతికూరలో సహజంగా ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మీ ఆకలి, కేలరీలను నియంత్రించడంలో సహాయపడుతుంది. మెంతులు తీసుకోవడం వల్ల కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. పొట్ట కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది బరువు తగ్గడానికి గొప్ప మార్గంగా ఉంటుంది.

మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనాలు.. మెంతి గింజలు మధుమేహం నిర్వహణ, నివారణకు అద్భుతంగా పనిచేస్తుంది. ఇది ఇన్సులిన్ చర్య, సున్నితత్వాన్ని పెంచడంలో సహాయపడటం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో మీకు సహాయపడుతుంది. మెంతి నీరు తీసుకోవడం అలవాటు కార్బోహైడ్రేట్లు, చక్కెర శోషణను నియంత్రిస్తుంది. మధుమేహం ఉన్నవారిలో చక్కెర స్థాయిలు పెరగకుండా చేస్తుంది. మెంతి గింజలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా ఉపయోగకరంగా పరిగణిస్తుంటారు.

కొలెస్ట్రాల్ నియంత్రణలో.. మధుమేహంతో పాటు, మెంతి నీటిని తీసుకోవడం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా మీకు ప్రయోజనం చేకూరుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో ఇది చాలా ప్రభావవంతంగా ఉంటుందని అధ్యయనాలు కనుగొన్నాయి. అధిక కొలెస్ట్రాల్ గుండె జబ్బులకు దారి తీస్తుంది. రోజూ మెంతికూర నీటిని తీసుకోవడం అలవాటు చేసుకోవడం వల్ల ఇలాంటి తీవ్రమైన, దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చునని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.

చర్మం ఆరోగ్యంగా ఉంచేందుకు.. మెంతి నీరు చర్మ ఛాయను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మెంతులు జీర్ణక్రియలో సహాయపడతాయి. టాక్సిన్స్‌ను బయటకు పంపుతాయి. ఇది చర్మ కణాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మెంతి గింజలలో విటమిన్-కె, విటమిన్-సి పుష్కలంగా ఉంటాయి. ఇది మొటిమలు, కళ్ళ కింద నల్లటి వలయాలు వంటి అన్ని చర్మ సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది. మెంతి నీటిని తీసుకోవడం అలవాటు చేసుకోవడం ద్వారా మీరు ఇలాంటి ప్రయోజనాలను ఎన్నో పొందవచ్చు.

పూజకు వాడే ఈ పూలతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు

ఆయుర్వేద మూలికలు శరీరంలోని ప్రతి భాగానికి మేలు చేస్తాయి. వాటిలో గొప్పదనం ఏమిటంటే అవి పూర్తిగా హానిచేయనివి, అంటే దుష్ప్రభావాల నుండి దూరంగా ఉంచుతాయి. కాబట్టి వాటిని ఎప్పుడైనా,ఎక్కడైనా ఉపయోగించవచ్చు..అటువంటి మూలికలలో ఒకటి శంఖం పువ్వు. శంఖం పువ్వు మెదడుకు చాలా ఆరోగ్యకరమైనది. పురాతన కాలంలో ఋషులు జ్ఞాపకశక్తిని పెంచడానికి దీనిని ఉపయోగించారు. మెదడును జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే మెదడు శరీరంలో ముఖ్యమైన భాగం. ఇది అన్ని పనులను సజా వుగా చేయడానికి సహాయపడుతుంది. సరైన పని పద్ధతిని కూడా నిర్ణయిస్తుంది. ఉత్తమ ఫలితాలను పొందడానికి మెదడు అన్ని అవయవాలను నిర్దేశిస్తుంది. అందువల్ల, మెదడుకు మంచి సంరక్షణ కూడా ముఖ్యం. ఆహారం, కార్యకలాపాలపై శ్రద్ధ చూపడం వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. క్రమమైన వ్యాయామం, తగినంత నిద్ర, మానసిక కార్యకలాపాలు, పోషకాలు అధికంగా ఉండే ఆహారంతో దీనిని చక్కగా నిర్వహించవచ్చు. మెదడు ఆరోగ్యంగా ఉండటానికి ఆయుర్వేద నివారణలను ఎంచుకోవడం మంచిది.

శంఖం పువ్వు బలహీనమైన జ్ఞాపకశక్తి, నిద్రలేమి, అజీర్తి, ADHD మరియు అనేక ఇతర మెదడు రుగ్మతలకు చికిత్స చేస్తుంది. స్మృతి వర్ధక శంఖపుష్పు ఒక సంజాన్య జ్ఞాపకశక్తిని పెంచే, మెదడు టానిక్ వంటిది. మేధస్సు, మెదడు పనితీరును మెరుగుపరచడానికి ఇది చురుకుగా పనిచేస్తుంది. ఏకాగ్రత, అభ్యాస సామర్థ్యం,?మానసిక అలసట, ఒత్తిడి, ఆందోళన, నిరాశ మొదలైన వాటిని మెరుగుపరచడంలో ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.

జ్ఞాపకశక్తిని పెంచుకోవడానికి శంఖం పువ్వును ఎలా ఉపయోగించాలో ఇక్కడ తెలుసుకోండి.. శంఖం పువ్వును నీరు లేదంటే పాలతో తీసుకోండి. శంఖపుష్ప పొడి, రసం, మాత్ర లేదా సిరప్ రూపంలో లభిస్తుంది. పగటిపూట భోజనం చేసిన తర్వాత నీరు లేదా పాలతో కలిపి తీసుకోవచ్చు. శంఖం ఆకుల రసాన్ని పాలతో కలిపి సేవించవచ్చు.

శంఖ పువ్వు టీ శంఖ పువ్వును తక్కువ మంటపై ఉడకబెట్టి, దాని టీ తాగడం వల్ల మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. తులసి, శొంఠితో శంఖం ఆకులను తులసి ఆకులు , అల్లం కలిపి పొడి చేసి తీసుకుంటే మంచిది.

కాలేయం దెబ్బతినకుండా ఉండటానికి మీరు కాఫీ తాగవచ్చు



మనలో చాలా మందికి కాఫీ తాగే అలవాటు ఉంటుంది. మనం ప్రతిరోజూ కాఫీ తీసుకోకపోతే, అది తరచుగా మనల్ని కొన్ని ఇతర ఆరోగ్య మరియు మానసిక సమస్యలకు దారి తీస్తుంది. అయితే పాలు లేని కాఫీ మనకు ఆరోగ్యాన్ని ఇస్తుందనడంలో సందేహం లేదు.

బ్లాక్ కాఫీ తాగితే కాఫీ మన కాలేయ పనితీరును కూడా కాపాడుతుంది.

లివర్‌డిసీస్ కేవలం కల మాత్రమే : కాలేయ వ్యాధుల విలన్‌ను తొలగించడానికి కేవలం తియ్యని బ్లాక్ కాఫీ తాగండి. నిజం ఏమిటంటే ఇది రోజుకు మూడు కప్పుల కాఫీ వరకు తాగవచ్చు. కాఫీలోని కెఫెన్ కాలేయాన్ని బంగారంలా కాపాడుతుంది.

లివర్ సిరోసిస్ : కాఫీ లివర్ సిరోసిస్ విలన్‌ను కూడా దూరం చేస్తుంది. రోజుకు కనీసం రెండు సర్వింగ్స్ కాఫీ తాగే వారికి లివర్ సిరోసిస్ వచ్చే ప్రమాదం చాలా తక్కువ. ఇది తగ్గడమే కాదు, లివర్ సిరోసిస్ ఉన్నవారు కాఫీ ద్వారా దాని నుండి బయటపడవచ్చు.

యాంటీ ఆక్సిడెంట్ : కాఫీలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది కాలేయ ఆరోగ్యానికి చాలా సహాయపడుతుంది. మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాలలో కాలేయం ఒకటి.

కాలేయ క్యాన్సర్ : రెగ్యులర్ గా కాఫీ తీసుకునే వారిలో లివర్ క్యాన్సర్ రిస్క్ చాలా తక్కువ. కాఫీ కాలేయ క్యాన్సర్‌ను 40% తగ్గించగలదు. మన జీవనశైలిలో మిగిలిన వాటిపై శ్రద్ధ పెట్టడం ద్వారా కాలేయ క్యాన్సర్‌ను కూడా తగ్గించవచ్చు.

స్మార్ట్‌గా చేస్తుంది : శక్తివంతంగా లేని వ్యక్తికి మీరు ఒక కప్పు కాఫీ ఇస్తే, అది తక్షణమే అతనిని ఉత్సాహపరుస్తుంది. ఇది రిఫ్రెషగా ఉండటమే కాకుండా శక్తినిస్తుంది.

టైప్ 2 డయాబెటిస్ : టైప్ 2 డయాబెటిస్‌ను నివారించడానికి అరకప్పు కాఫీ సరిపోతుంది. రోజుకు కనీసం మూడు కప్పుల కాఫీ తాగడానికి ప్రయత్నించండి. ఇది యువతకు అత్యంత ఉపయోగకరంగా ఉంటుంది. వారిలో ఇప్పుడు టైప్ 2 మధుమేహం కనిపిస్తుంది.

డిప్రెషన్‌తో పోరాడుతుంది : డిప్రెషన్‌తో పోరాడడంలో కాఫీ ముందుంది. ఇది మెదడులో డోపమైన్ స్థాయిలను పెంచుతుంది. ఈ హార్మోన్ మనకు ఆనందాన్ని ఇస్తుంది మరియు మనల్ని డిప్రెషన్ నుండి బయటకు లాగుతుంది.

క్యాన్సర్‌ను నివారిస్తుంది : క్యాన్సర్‌తో పోరాడడంలో కాఫీ ముందుంది. కొలొరెక్టల్ క్యాన్సర్ మరియు కాలేయ క్యాన్సర్ వాటిలో ముఖ్యమైనవి. రోజూ నాలుగైదు కప్పుల కాఫీ తాగండి.

కూరగాయల్ని ఇలా వండితే విటమిన్స్ అలానే ఉంటాయి

వీటితో పాటు రోజువారీ ఆహారంలో కూరగాయలను చేర్చుకోవడం వల్ల గుండె జబ్బులు, స్ట్రోక్, క్యాన్సర్ మొదలైన వివిధ దీర్ఘకాలిక వ్యాధులని తగ్గించొచ్చు.

కూరగాయల్ని ఉడికిస్తే.. ఇప్పుడు వంట విషయానికొస్తే కూరగాయలను ఉడికించడం వల్ల వాటిలోని పోషకాలు పోతాయని నివేదికలు చెబుతున్నాయి. మీరు కూరగాయలను వండే విధానం వాటి పోషకాలను మార్చగలదు. ఉదాహరణకు బి, సి వంటి నీటిలో కరిగే విటమిన్లు వంట పద్ధతులకు చాలా సున్నితంగా ఉంటాయి. ఈ విటమిన్లని ఉడకబెట్టినప్పుడు కూరగాయల నుండి బయటకు వెళ్ళిపోతాయి. వేడి వల్ల ఆథోకరణం చెందుతాయి. అయితే, ఎ, డి, ఈ, కె వంటి కొవ్వులో కరిగే విటమిన్లు విషయానికొస్తే అవి వంట ప్రక్రియలో మెరుగ్గా పనిచేస్తాయి. ఖనిజాల విషయానికొస్తే, వేడి కొన్ని జీర్ణక్రియ, శోషణ, జీవక్రియని మెరుగుపరుస్తుంది.

డాక్టర్స్ ఏం చెబుతున్నారంటే..

భోపాల్‌కి చెందిన డైట్ అండ్ న్యూట్రిషన్ ఎక్స్‌పర్ట్ శ్రుతి నాయుడు చెప్పిన దాని ప్రకారం వంట చేసే సమయంలో పోషకాల కోల్పోవడం గురించి మాట్లాడుతూ కూరగాయలను వండినప్పుడు వాటిలోని రసాలు పోతాయి. ఇవి ఆహారంలో పెద్ద విటమిన్లను దూరం చేస్తాయి. అంతేకాదు, కూరగాయల గ్రిల్లింగ్ ప్రక్రియలో 40 శాతం బి విటమిన్స్ పోతాయి. అలాగే, చాలా కూరగాయల్లో సమృద్ధిగా ఉండే విటమిన్ సి విషయానికొస్తే ఉడకబెట్టినప్పుడు తగ్గుతుంది.

పచ్చి కూరగాయలు తినాలా.. అదే విధంగా శ్రుతి చెప్పిన ప్రకారం, చాలా పచ్చి కూరగాయల్లో పోషకాలను ఇస్తాయి. ఎందుకంటే కూరగాయలను ఉడికించడం వల్ల విటమిన్స్, మినరల్స్ వంటి సహజ ఎంజైమ్స్ నాశనం అవుతాయి. అంతేకాకుండా, నూనె, మసాలాలు ఆహారాల పోషకాలను ప్రభావితం చేస్తాయి. కూరగాయలు రుచికరమైనవి అయినప్పటికీ, పచ్చి కూరగాయలు ఎక్కువ ఫైబర్, పోషకాలను అందిస్తాయి. అందువల్ల వండిన వాటి కంటే పచ్చి కూరగాయలు ఎక్కువగా తినాలి.

కడిగాకే కోయడం.. కూరగాయల్లోని పోషకాలు పోవడానికి కారణాలలో వాటిని అతిగా ఉడికించడం ఒకటి అని శ్రుతి చెబుతుంది. చాలా మంది కూరగాయలను ముందుగా కట్ చేసి ఆ తర్వాత వాటిని కడగుతారు. ఆ సమయంలో పోషకాలు వెళ్ళిపోతాయి. దీని బదులు ముందుగానే కూరగాయలను కడిగి ఆ తర్వాత కడగాలి. అప్పుడు అందులోని ఫైబర్ అలానే ఉంటుంది. అదే విధంగా చాలా మంది కూరగాయలను చాలా సార్లు నీటిలో నానబెడతారు. అలా ఎక్కువ శాతం నానబెట్టకూడదు. ఎందుకంటే కూరగాయల్లో అప్పటికే నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇలా నీటిని నానబెట్టడం వల్ల ఖనిజాలు పోతాయి. కూరగాయలు వండేటప్పుడు ఇలా చేయొద్దు. అప్పుడు అందులోని ఖనిజాలు అలానే ఉండిపోతాయి.

ఇలా కూరగాయలను వండేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించడం వల్ల వాటిలోని పోషకాలు అలానే ఉంటాయి.

సీసీ డ్రెయిన్లు, కాలువల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పార్వతీపురం నియోజకవర్గం అత్యంత దిగ్విజయంగా నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఇటీవల కాలంలో పార్వతీపురం పురపాలక సంఘం, శంఖవీధి సచివాలయం పరిధిలో గల 23 వ వార్డు లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వార్డులో గుర్తించిన దశాబ్దాల నాటి మురుగు కాలువలు, సీసీ రోడ్లు నిర్మాణం వంటి సమస్యలకు శాస్వత పరిష్కారం చూపెందుకు ఎమ్మెల్యే స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు కలిసి 70 మీటర్ల సీసీ డ్రైన్, 150 మీటర్ల సీసీ రోడ్లు నిర్మాణ పనులకు ఘనంగా శంఖుస్థాపన నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన ప్రతీ సమస్యకూ పరిష్కారం చేసి చూపడం జరుగుతుంది అని అందులో భాగంగానే ప్రభుత్వం ఒక్కో సచివాలయానికి ప్రత్యేకంగా మంజూరు చేసిన 20లక్షల రూపాయల నిధులతో ఈ వార్డు పరిధిలో దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేస్తూ త్వరలోనే ప్రజలకు స్థానిక సమస్యల నుంచి శాస్వితపరిష్కారం చూపించడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బి గౌరీశ్వరి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, స్థానిక కౌన్సిలర్ మంత్రి ఉమామహేశ్వరి, కౌన్సిలర్ నిమ్మకాయల సుధీర్, జి బాల మురళికృష్ణ, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ కు ఎంపిక పోటీలు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): 42వ జాతీయ జూనియర్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ కు రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలు ఈ నెల 17 నుండి 19 వ తేదీ వరకు పార్వతీపురంలో జరుగుతుందని జిల్లా క్రీడల చీఫ్ కోచ్ ఎస్.వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ జూనియర్ బాలురు, బాలికలు, ఇండియన్ రౌండ్, రికర్వ్ , కాంపౌండ్ పోటీలకు ఎంపికను పార్వతీపురంలో చేపట్టడం జరుగుతుందని ఆయన వివరించారు. అక్టోబర్ 17 నుండి 19 వరకు పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా ఆర్చరీ అసోసియేషన్, చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీ సంయుక్తంగా ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారని అన్నారు. ఇందులో ఎంపిక అయిన వారు నవంబర్ 3 నుండి 12 వరకు గోవాలో ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించే జాతీయ పోటీలలో పాల్గొంటారని చెప్పారు. ఎఎఐ నిబంధనల మేరకు ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. పోటీలో పాల్గొనే జిల్లా జట్టు వెంటనే ఆధార్ కార్డ్, పుట్టిన తేదీ ధ్రువపత్రం, ఆర్చరీ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తో జిల్లా క్రీడల అథారిటీలో నమోదు చేసుకోవాలని అన్నారు. ఆర్చరీ ఛాంపియన్ షిప్ లో పాల్గొనే క్రీడాకారులు రూ.1500 ఎంట్రీ ఫీజు చెల్లించాలని తెలిపారు. క్రీడాకారులు జనవరి 2002 తరువాత జన్మించిన వారై ఉండాలన్నారు. ఆర్చరీ లో పాల్గొనే అభ్యర్థులు తప్పని సరిగా జిల్లా ఆర్చరీ అసోసియేషన్ లో నమోదు చేసుకొని ఉండాలని ఆయన వివరించారు. మెడికల్ పొందని క్రీడాకారులు రూ.500 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని తెలిపారు. జిల్లాల నుండి ప్రతి ఈవెంట్ లో 6గురు బాలురు, 6గురు బాలికలు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. 17న ఇండియన్ రౌండ్, 18 న రికర్వ్,19న కాంపౌండ్ పోటీలకు ఉదయం 8 నుండి సాయంత్రం 6 గంటల వరకు ఎంపిక జరుగుతుందని ఆ ప్రకటనలో వివరించారు.

పట్టభద్రులు ఓటర్లుగా నమోదు కావాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): భారత ఎన్నికల సంఘం వారు శ్రీకాకుళం-విజయనగరం- విశాఖపట్నం పట్టభద్రుల నియోజకవర్గం డి - నోవో ఓటర్ల జాబితాల తయారీకి 1.11.2022 ను అర్హత తేదీగా ప్రకటిస్తూ షెడ్యూల్ విడుదల చేసి యున్నారు. సదరు షెడ్యూల్ ప్రకారం అర్హులైన వారి నుండి పట్టభద్రుల నియోజకవర్గం నందు వారి పేర్లు నమోదు కొరకు తేది 01.10.2022 నాటి నుండి తేది 07.11.2022 నాటి వరకు ధరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కల్పించి యున్నారు.పై అదేశల ప్రకారం ఓటర్ల నమోదు అధికారి శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం పట్టభద్రుల నియోజకవర్గం మరియు జిల్లా రెవెన్యూ అధికారి, విశాఖపట్నం వారు తేదీ.01.10.2022న ఓటర్ల జాబితా తయారు కొరకు పబ్లిక్ నోటీసు Annexure- A జారీ చేసియున్నారు. సదరు నోటిఫికేషన్ లో అర్హతలు మరియు ధరఖాస్తులు తీసుకొను అధికారుల జాబితా ప్రచురింపబడి యున్నది.

నేటి వరకు (శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం పట్టభద్రుల నియోజకవర్గం నందు గల 6 జిల్లాల లోను తేది 13.10.2022 నాటికి ఆన్ లైన్ మరియు ఆఫ్ లైన్ ద్వారా. (1) శ్రీకాకుళం 3231, (2) విజయనగరం - 4149, (3) పార్వతీపురం మన్యం - 735, (4) అల్లూరి సీతారామ రాజు - 923, (5) విశాఖపట్నం- 7047, (6) అనకాపల్లి-266) వెరసి మొత్తం 18,745 సమర్పించబడియున్నవి. కావున శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి మరియు అల్లూరి సీతారామ రాజు జిల్లాలలో సాధారణ నివాసులైన అర్హులైన వ్యక్తులు తమ పేర్లను నిర్లేశించిన పారమ్ 18లో సప్లార్టింగ్ డాక్యుమెంట్లతో పాటు తేది 07.11.2022 లో గా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (జిల్లా రెవెన్యూ అధికారి, విశాఖపట్నం) లేదా అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి మరియు అల్లూరి సీతారామ రాజు జిల్లలో గల అందరు శాసనసభ నియోజకవర్గం ఓటరు నమోదు అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, జోనల్ కమిషనర్లు, తహసీల్దారు మరియు మండల పరిషత్ డవలప్మెంట్ అధికారులు) వారి కార్యాలయాల్లో కాని www.ceoandhra.nic.inవెబ్సైట్ నందు ఆన్ లైన్ ద్వారా కానీ ఫారం-18. ధరఖాస్తులు సమర్పించ వలసినదిగా కోరడమైనది.అర్హులైన వ్యక్తులందరూ ఈ సదుపాయాన్ని ఉపయోగించుకొని ఓటర్ల జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని మరియు గ్రాడ్యుయేట్ నియోజకవర్గం యొక్క తప్పులు లేని ఎలక్టోరల్ రోల్ తయారీలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారికి అవసరమైన సహకారాన్ని అందించాలని అభ్యర్థించడమైనది.

బిఎన్‌బి రావు సేవలు ఆదర్శనీయం

ఘనంగా పుట్టినరోజు వేడుకలు

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): సర్పంచ్, జర్నలిస్ట్,ఎల్ ఐ సి సీనియర్ డెవలప్ మెంట్ అధికారి గా నాలుగు దశాబ్దులుగా సేవలు అదించి లక్షలాది మందికి ఆదర్శం గా మారారని బడే నాగభూషణ రావు (బిఎన్‌బి రావు) సేవలను పలువురు ప్రశంసలు కురిపించారు.

ఆధ్యాత్మిక, సేవా రంగాల్లో బడే నాగ భూషణ రావు సేవలు అదర్శనీయమని కొనియాడారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో బిఎన్‌బి రావు 61వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి.. ఈ సందర్భంగా బిఎన్‌బిని ట్రోఫీలాచార్యులుగా కొనియాడారు. నాలుగు దశాబ్దాలుగా పార్వతీపురంలో సావారంగానికి బిఎన్‌బి రావు బ్రాండ్ అంబాసిడర్ గా మారారని స్థానికులు ఆయనను ఆదర్శంగా తీసుకొని స్థిరపడ్డారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. బిఎన్‌బి రావు మరెన్నో జన్మదినోత్సవాలను జరుపుకుంటూ ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌బి రావు శిష్య బృందం ఆయనను ఘనంగా సత్కరించుకున్నారు. బిఎన్‌బి రావు 61వ పుట్టినరోజు వేడుకలను ఆహ్లాదకర వాతావరణంలో కుటుంబ సభ్యుల సమక్షంలో ఆనందంగా జరుపుకున్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం పురపాలక సంఘంలో గల వార్డులలో త్రాగునీరు సమస్యకు తక్షణ పరిష్కారంతో పాటుగా మౌలిక సదుపాయాల కల్పనలో బాగంగా 30వార్డులలో గల వివిధ దశల్లో ఉన్న అభివృద్ధి పనులతో పాటు ఇటీవల 12 వార్డు సచివాలయంల పరిధిలో సుమారుగా 25 వార్డులలోఎమ్మెల్యే అలజంగి జోగారావు గారి అధ్యక్షతన చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకూ పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకోవడంలో బాగంగా ఈరోజు ఉదయం మున్సిపల్ కమిషనర్ సమక్షంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, గుత్తేదారులతో కలిసి ఎమ్మెల్యే అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో పురపాలక సంఘం సమగ్ర అభివృద్ధి, సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా చర్చించడం జరిగినది. ఎమ్మెల్యే ఇటీవల కాలంగా పురపాలక సంఘంలో నిర్వహిస్తూ వస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతీ ఒక్కరినీ కలుసుకుని వార్డులలో ప్రతీ సమస్యను తెలుసుకునీ వాటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించెందుకు అవసరం అయిన ప్రణాళికలకు రూపొందించడంతో పాటు అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేసేందుకు అధికారులు అందుబాటులో గల గుత్తేదారులతో సమన్వయం చేసుకుని ప్రతీ ఒక్క కాలువలు, సీసీ రోడ్లు, త్రాగునీరు పైప్లైన్ వంటి అభివృద్ధి పనిని సకాలంలో పూర్తి చేసి పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నది అని ఎమ్మెల్యే అలజంగి జోగారావు సమీక్షా సమావేశం దిశా నిర్దేశనం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు చైర్ పర్సన్ బి గౌరీశ్వరి, వైస్ చైర్మన్ ఐ గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, ఏ ఎం సీ వైస్ చైర్మన్ వి శంకర్రావు, మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులు, మున్సిపల్ కమీషనర్, అధికారులు డిఈ, ఏఈలు, గుత్తేదారులు, వైసీపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బైజూస్ ఒప్పందాన్ని రద్దు చేయాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): ఆన్లైన్ పాఠాల బోధన పేరుతో విద్యార్థులను స్మార్ట్ ఫోన్లు తీసుకొని రావాలని పాఠశాల విద్యా శాఖ ఇచ్చిన ఉత్తర్వులను భారత విద్యార్థి ఫెడరేషన్ పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకించింది. బైజూస్ ఒప్పందాని వ్యతిరేకిస్తూ శుక్రవారం పార్వతీపురం స్థానిక సుందయ్యభవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి. పండు, పి. రాజశేఖర్ పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ ఐ మన్యం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు ఒప్పందంలో భాగంగా పాఠశాల విద్యలో ఆన్లైన్ పాఠాల పేరుతో బైజుస్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని, ఆ ఒప్పందాని కప్పిపుచ్చుకునేందుకు విద్యార్థుల్లో నాణ్యత పెంచేందుకే నిర్ణయం చేసామని రాజకీయ ప్రచారం చేయడం విడ్డూరమని అన్నారు. భవిష్యత్తులో పాఠాలు చెప్పడానికి టీచర్లు అవసరం లేదనేది దీని సారాంశమని తెలిపారు. నేటికీ 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా భర్తీ చేయకుండా తాత్సర్యం చేయడం, పాఠశాలలను కుదించడం లాంటివి ఉన్నాయని, కరోనా సమయంలో ఆన్లైన్ పాఠాల వలన జరిగిన నష్టాల నుండి నేటికి విద్యార్థులు తేలుకోలేకపోతున్నారని, ఆన్లైన్ పాఠాల వలన అంతరాలు పెరుగుతాయని కరోన సమయంలో వచ్చిన అనుభవాలను విద్యారంగ పరిశోధకులు తెలుపుతున్నారని తెలిపారు. ఇప్పటికే విద్యార్థులు ప్రభుత్వ బడులకు దూరమవుతున్న సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందని, మూడు రోజుల క్రితమే ప్రభుత్వ బడులలో 3,98,117 మంది విద్యార్థులు కరోనా అనంతరం తగ్గారని విద్యాశాఖ మంత్రే తెలిపారని గుర్తుచేశారు. విద్యా నాణ్యత ప్రమాణాల లోపాలవల్లే ఈ దుస్థితి ఏర్పడిందని వాపోయారు. ఇటువంటి నేపథ్యంలో ఆన్లైన్ పాఠాల కొసం ఫోన్లు తెచ్చుకోండి అని ప్రభుత్వం చెప్పడం, ఆన్లైన్ పాఠాల వైపు పిల్లలను మొగ్గుచూపడం విద్యా వ్యవస్థకు నష్టదాయకమని అన్నారు. వెంటనే విద్యా శాఖ ఉత్తర్వులను, బైజూస్ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం ఇస్తానన్న ట్యాబ్స్ అందించి, తరగతి గదిలో డిజిటల్ క్లాసులు అభివృద్ధి, టీచర్ పోస్టుల భర్తీ ద్వారా విద్యార్థుల్లో నాణ్యత పెరుగుతుందని అటువంటి దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని, 117 జిఓలో విలీనం చేస్తున్న పాఠశాలలను పునఃరుదించాలని ప్రభుత్వానికి విద్యార్థుల తరపున ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ కోరుతుందని అన్నారు.

విశాఖలో బలప్రదర్శనకు వైసీపీ రెడీ-పోటీగా రంగంలోకి పవన్, టీడీపీ



ఏపీలో అమరావతి రైతుల పాదయాత్ర నేపథ్యంలో మూడు రాజధానులపై స్వరం పెంచిన అధికార వైసీపీ శనివారం విశాఖలో భారీ స్థాయిలో గర్జన ర్యాలీ నిర్వహించేందుకు సిద్ధమైంది. ఇందుకోసం ఇప్పటికే నాన్-పొలిటికల్ జేఏసీ పేరుతో ఓ వేదికను ఏర్పాటు చేయడంతో పాటు కమిటీలు, రౌండ్ టేబుల్ భేటీలతో ఉద్యమాన్ని ఎగదోసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అదే సమయంలో అమరావతి రాజధానికి మద్దతుగా ఉన్న జనసేనాని పవన్ కళ్యాణ్ కూడా విశాఖలో రేపు పర్యటించబోతున్నారు.

మూడు రాజధానులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అధికార వైసీపీ రేపు విశాఖలో భారీ స్థాయిలో గర్జన ర్యాలీ నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. వికేంద్రీకరణకు మద్దతుగా వైసీపీ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అధికార పార్టీ ఏర్పాటు చేసిన నాన్-పొలిటికల్ జేఏసీ సహకరిస్తోంది. ఇందులో భాగంగా రేపు విశాఖ అంబేద్కర్ విగ్రహం నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించనున్నారు. ఈ పాదయాత్ర ద్వారా మూడు రాజధానులపై ఉత్తరాంధ్ర స్వరం వినిపించాలని వైసీపీ పట్టుదలగా ఉంది. ముఖ్యంగా అమరావతి రైతుల పాదయాత్ర ఇక్కడికి వచ్చేలోపే ఈ ర్యాలీ నిర్వహణతో హెచ్చరికలు పంపేందుకు వైసీపీ రెడీ అవుతోంది.

శనివారం పవన్ కళ్యాణ్ టూర్ అదే సమయంలో అక్టోబరు 15 నుంచి మూడోజుల పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్ విశాఖలో పర్యటించాలని నిర్ణయించారు. ఉత్తరాంధ్రలో జనవాణితో పాటు పలు కార్యక్రమాల కోసం పవన్ కళ్యాణ్ ఇక్కడికి వస్తున్నారు. పవన్ రాక సందర్భంగా ఉత్తరాంధ్రకు చెందిన జనసేన నేతలు విశాఖకు వస్తున్నారు. వీరితో పవన్ బిజిబిజిగా గడపబోతున్నారు. అసలే అమరావతి రాజధానికి అనుకూలంగా ఉన్న పవన్ కళ్యాణ్ వైసీపీ గర్జన రోజే ఇక్కడికి వస్తుండటంతో ఎలాంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

శనివారం టీడీపీ ఉత్తరాంధ్ర భేటీ అదే సమయంలో టీడీపీ కూడా విశాఖలోనే ఉత్తరాంధ్ర పార్టీ నేతల భేటీ నిర్వహిస్తోంది. ఇప్పటికే విశాఖలో రాజధాని ఏర్పాటుకు వ్యతిరేకంగా అమరావతి రాజధానికే మద్దతునిస్తున్న టీడీపీపై స్థానికంగా వ్యతిరేకత పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సేవ్ ఉత్తరాంధ్ర నినాదంతో దీన్ని కౌంటర్ చేయాలని చంద్రబాబు తమ నేతలకు సూచించారు. దీంతో రేపటి భేటీలో వైసీపీ ఉత్తరాంధ్రలో చేస్తున్న విధ్వంసానికి వ్యతిరేకంగా సేవ్ ఉత్తరాంధ్ర గళం విని పించేందుకు టీడీపీ నేతలు సిద్ధమ వుతున్నారు. ఇలా ఒకే రోజు వైసీపీ గర్జన, పవన్ టూర్, టీడీపీ ఉత్తరాంధ్ర భేటీతో రేపు విశాఖలో ఏం జరగబోతోందనే టెన్షన్ పెరుగుతోంది.

పాకిస్థాన్‌లో విషాదం: వరద బాధితుల బస్సుకు మంటలు.. 18 మంది సజీవ దహనం

పాకిస్థాన్‌లోని కరాచీలో తీవ్ర విషాదం నెలకొంది. వరద బాధితులతో వెళ్తున్న బస్సుకు మంటలు అంటుకోవడంతో అందులో ప్రయాణిస్తున్న వారిలో 18 మంది సజీవ దహనమయ్యారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. బస్సులో ప్రయాణిస్తున్న వారందరూ వరద బాధితులే. వారికి కరాచీ సమీపంలోని ఎం-9 మోటార్ వే సమీపంలో ఆశ్రయం కల్పించారు. పాకోల్ వరదలు తగ్గుముఖం పట్టి సాధారణ పరిస్థితులు నెలకొనడంలో వారంతా తిరిగి బస్సులో సొంత జిల్లా దాదుకు బయలుదేరారు. ఈ క్రమంలో బస్సు వెనక భాగంలో అంటుకున్న మంటలు క్షణాల్లోనే బస్సు మొత్తం వ్యాపించాయి. కొందరు కిటికీల నుంచి దూకి తప్పించుకుని బయటపడ్డారు. మరికొందరు మాత్రం మంటలకు ఆహుతయ్యారు.

ప్రమాద సమయంలో బస్సులో 47 మంది ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారని, ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు. కాగా, పాకిస్థాన్‌లో ఇటీవల సంభవించిన వరదలు ఆ దేశాన్ని అతలాకుతలం చేశాయి. ఆ దేశ చరిత్రలోనే ఎన్నడూ లేనంతగా వానలు కురిసి బీభత్సం సృష్టించాయి. దేశంలో దాదాపు సగం భూభాగం వరదల్లో చిక్కుకుంది. అందులో సింధ్ ప్రావిన్సులోని దాదు జిల్లా కూడా ఉంది. తాజా ప్రమాదంలో మరణించిన వారు ఈ జిల్లాకు చెందిన వారే. కాగా, ఆగస్టులో పంజాబ్ ప్రావిన్సులో ఆయిల్ ట్యాంకర్, బస్సు ఢీకొన్న ఘటనలో 20 మంది సజీవ దహనమయ్యారు.

SITUATION VACANT
Medical representative for 41 yrs old reputed organizagtion at Vizianagaram.
Call :8685663763

DRY FRUITS
Sri Lalithambika "Nutri Home DRY FRUITS. Badam Rs.680/- Cashew Rs. 680/-
Call :7680039666

REQUIRED
COOK (Male / Female) for hostel at Vizianagaram.
Call :9177734568

FOR SALE (HOUSE)
145Sqrd Individual house available at Babametta, Vizianagaram.
Call :8500528021

FOR SALE (SITE)
150Sqft 24x60 North facing site at Padmavathi nagar, near Sachivalayam, Vizianagaram
Call :8500528021

FOR SALE (HOUSE)
22x48 North facing Individual house available at Babametta, Vizianagaram.
Call :8500528021

Flat For sale:
B5 Layout, Seethammadhara, Near Port stadium East gate."Only 3 floors. Each floor 2 flats only. Over twenty years old. UDS:50.37 sq yds."Lift facility with two scooter parking. Rs. 55 lakhs contact: Sastry 9848197197

Flat For sale
Babametta 2000 sft south faceing 1 flor trible bed room aviable if u want pls call me my contact no 8500528021

Flat For sale
Phool bag area 40×60, 267 sqd West facing ,only 16500 any interest
call me now 8500528021

Flat For sale
Prakruti Realesate YSR nagar.vuda bit South facing 36×45-180sqd just 9500

Flat For sale
VUDA PLOT SALE AT PM PALEM VIZAG"Location: Siddartha Nagar layout"Pm palem to Baba college Road."Pm palem Lost Bustand near."North Facing"160 Sqyds "Sqyd (9500/-) site rate Negotiable. "Ready for construction " Contact"MN Real Estate"9441114657

Flat For sale
1360 sq feet . 5ai ratana highest.3bhk celling.. cobordes.. 1st floor.101.. Beside MH school.vizianagram.

Flat For sale
85 cents"Per cent 3 lakhs"East facing "Sangivalasa,tagar apuvallasa"
Contact No: 8500528021

Flat For sale
Site for sale at roluguntla 30 acres with cachew trees (7 lakhs income this year) and coconut trees with farm house "Rs.35lakhs per acre

Flat For sale
Babametta individual house 130 sqrd west faceing if u want pls call me my contact no 8500528021

Flat For sale
Padmavathi nagar 200 sqrd east faceing if u want pls call me my contact no 8500528021

త్వమేవాహమ్

కన్నతల్లి కడుపులోంచి బయటపడి, తొలిసారి ఊపిరిని పీల్చిన క్షణం నుంచి, పుడమి తల్లి కడుపులోకి చేరుకునేందుకు ఆఖరిసారి ఊపిరిని విడిచిపెట్టడం దాకా సాగే ప్రస్థానం పేరే.

నేను : ఈ నేను ప్రాణశక్తి అయిన "ఊపిరి" కి మారుపేరు

ఊపిరి ఉన్నంతదాకా 'నేను' అనే భావన కొనసాగుతూనే ఉంటుంది. జననమరణాల మధ్యకాలంలో సాగే జీవనప్రవంతిలో ఈ 'నేను' ఎన్నెన్నో పాకలు పోతుంది. మరెన్నో విన్యాసాలు చేస్తుంది.ఈ 'నేను' లోంచే 'నాది' అనే భావన పుడుతుంది!

ఈ నాది లోంచి

1. నావాళ్ళు, 2. నాభార్య, 3. నాపిల్లలు, 4. నాకుటుంబం, 5. నాఆస్తి, 6. నాప్రతిభ, 7. నాప్రజ్ఞ, 8. నాగొప్పు...

అనేవి పుట్టుకొచ్చి చివరికి ఈ నేను అనే భావన

భూమండలాన్ని కూడా మించిపోయి, ఆకాశపు సరిహద్దును కూడా దాటిపోయి, నిలువెత్తు విశ్వరూపాన్ని దాల్చి అహం గా ప్రజ్వరిల్లుతుంది.

అహం అనే మాయ పొర కమ్మేసిన స్థితిలో ఈ 'నేను' 'నేనే సర్వాంతర్యామిని'

అని విర్రవీగుతుంది. నాకు ఎదురే లేదని ప్రగల్భాలు పలుకుతుంది.

1. పంతాలతో, 2. పట్టింపులతో, 3. పగలతో, 4. ప్రతీకారాలతో

తన ప్రత్యర్థిని సర్వనాశనం చేయడానికి సిద్ధపడుతుంది

1 .బాల్య, 2. కౌమార, 3. యౌవన, 4. వార్ధక్య

దశలదాకా విన్నులింగ తేజంతో విజేతగా నిలిచిన 'నేను'అనే ప్రభ ఏదో ఒకనాడు.

మృత్యుస్పర్శతో కుప్పకూలిపోతుంది.

వందిమాగధులు కైవారం చేసిన శరీరం కట్టెలా మిగులుతుంది.

సుందరీమణులతో మదనోత్సవాలు జరుపుకొన్న దేహం నిస్తేజంగా పడి ఉంటుంది.

సుఖభోగాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగిన 'నేను' చుట్టూ చేరిన బంధుమిత్ర సపరివారపు జాలి చూపులకు కేంద్ర బిందువుగా మారుతుంది.

కడసారి చూపులకోసం, కొన్ని ఘడియలపాటు ఆపి ఉంచిన విగతజీవికి అంతిమయాత్ర మొదలవుతుంది.

మరుభూమిలో చితిమంటల మధ్యే సర్వబంధనాల నుంచి విముక్తి కలుగుతుంది.

మొలకుచుట్టిన ఖరీదైన కౌపీనంతో సహా, మొత్తంగా కాలి బూడిద అవుతుంది.

నేనే శాసన కర్తను, నేనే ఈ భూమండలానికి అధిపతిని, నేనే జగజ్జేతను... అని మహోన్నతంగా భావించిన

నేను లేకుండానే మళ్ళీ తెల్లవారుతుంది.

రోజు మారుతుంది.

ఊపిరితో మొదలై ఊపిరితో ఆగిన 'నేను' కథ అలా సమాప్తమవుతుంది.

అందుకే ఊపిరి ఆగకముందే ?నేను

గురించి తెలుసుకో అంటుంది భగవద్గీత

చితిమంటలను చూస్తున్నప్పుడు కలిగేది శ్మశానవైరాగ్యం మాత్రమే.

అది శాశ్వతం కానే కాదు

నేను గురించిన సంపూర్ణమైన అవగాహనతో ఉన్నప్పుడే, పరిపూర్ణమైన

' వైరాగ్యస్థితి ' సాధ్యమవుతుంది.

వైరాగ్యంలో అంటే అన్నీ వదిలేసుకోవడం కానేకాదు.

దేనిమీదా మోహాన్ని కలిగి ఉండకపోవడం.

తామరాకుమీద నీటి బొట్టులా జీవించగలగడం.

స్వర్గ దినరకాలు ఎక్కడో లేవు. మనలోనే ఉన్నాయి.

మనిషికి, ఆత్మదృష్టి నశించి బాహ్యదృష్టిలో జీవించడమే నరకం.

అంతర్ముఖుడై నిత్యసత్యమైన ఆత్మదృష్టిని పొందగలగడం స్వర్గం.

ఈ జీవన సత్యాన్ని తెలియచేసేదే వేదాంతం.

1. నిజాయతీగా, 2. నిస్వార్థంగా, 3. సద్వర్తనతో, 4. సచ్చీలతతో 5. భగవత్ ధ్యానం తో జీవించమనేదే

వేదాంతసారం: 'అహం బ్రహ్మోస్మి' అంటే 'అన్నీ నేనే' అనే స్థితి నుంచి

త్వమేవాహమ్‌లో అంటే నువ్వేనేను

అని భగవంతుడి పట్ల చిత్తాన్ని నిలుపుకోగల తాదాత్మ్య స్థితిని చేరుకోగలిగితేనే మానవ జన్మకు సార్థకత.

గర్భిణీ, శిశువుల నమోదు పక్కగా జరగాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గర్భిణీ, శిశువుల వైద్య పరీక్షలు, వివరాల నమోదు పూర్తి స్థాయిలో పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వైద్య అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ఏరియా ఆసుపత్రి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, అధికారులతో వైద్య సేవలపై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతా, శిశు నమోదు పక్కగా ఉంటే అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించేందుకు సులభతరం అవుతుందన్నారు. ఎనిమియా ముక్తభారత్ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యత గా తీసుకొని గర్భిణీలకు హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు నిర్వహించి ఫలితాలను అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ప్రత్యేక యాప్ లో నమోదు చేయాలని సూచించారు. ఎన్ సీ డి, సి డీ సర్వేలో భాగంగా బి.పి, సుగర్ తోపాటు దీర్ఘ కాలిక రోగాలు, జ్వరాలు, మలేరియా వ్యాధుల వివరాల సర్వే పూర్తి కావాలన్నారు. శిశువులకు, చంటి పిల్లలకు సంబంధించి టీకా నిర్వహణ వివరాలను ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకం క్రింద ప్రసవం అనంతరం అందిస్తున్న మొత్తాన్ని సకాలంలో చెల్లించాలని చెప్పారు. నాడు - నేడు కార్యక్రమం క్రింద నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనులు త్వరితగతిన జరగాలని ఏపిఎమ్ఎస్ ఐడిసి ఇంజనీరింగ్ అధికారి ప్రసన్న కుమార్ ను ఆదేశించారు. శత శాతం బయోమెట్రిక్ హాజరు నమోదు అయ్యేవిధంగా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. బాగాదిజగన్నాథ రావును ఆదేశించారు.

అనంతరం అయుష్మాన్ ఉత్కృష్ట పురస్కారం జాతీయ అవార్డు జిల్లాకు రావటం పట్ల వైద్య, ఆరోగ్య అధికారులు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి మరియు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.బి. వాగ్దేవి, రాష్ట్రీయ బాల స్వస్థ్యా కార్యక్రమం సమన్వయ అధికారి డా. ధవళ భాస్కర రావు, జిల్లా మలేరియా అధికారి కె.పైడి రాజు, జిల్లా టి.బి. నియంత్రణ అధికారి సి హెచ్.విజయ కుమార్, జిల్లా రోడ్లు, భవనాల శాఖ ఈ ఈ ఎమ్.జేమ్స్, పార్వతీపురం, సీతంపేట డిప్యూటీ డివిహెచ్ ఓ లు పి.అనిల్, లక్ష్మి పార్వతి, ప్రోగ్రామ్ అధికారులు, వైద్యులు, తదితరులు, పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఏం.ఎల్.సి ఓట్ల నమోదు

పాడేరు, (విశాఖ సమాచారమ్): బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఉత్సాహంగా ఉత్తరాంధ్ర పట్ట బధులు ఏం. ఎల్. సి ఓట్ల నమోదు ప్రక్రియ నిర్వహిస్తున్నామని గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కురుస ఉమా మహేశ్వర రావు పేర్కొన్నారు.2019 అక్టోబర్ 31 వరకు డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు అందరూ ఈ పట్ట బధులు ఏం. ఎల్. సి ఓట్ల నమోదు చేసుకునేందుకు అర్హులని తెలిపారు, ఈ సందర్భంగా పాడేరు మండలం లోని రాయి గెడ్డ బాలికల ఆశ్రమ పాఠశాల, డోకులూరు ప్రభుత్వ బాలుర పాఠశాల, గుత్తుల పుట్టు బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుల తో వారి పాఠశాలల్లో ఓట్ల నమోదు ప్రక్రియ పై సమావేశం నిర్వహించడం జరిగింది అని తెలిపారు, ఓట్ ఎన్రోల్మెంట్ అప్లికేషన్ లను సంబంధిత పాఠశాల సిబ్బంది కి అందజేశారు,ఈ కార్యక్రమం లో బీజేపీ ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జి కురుస రాజారావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు లకే భాస్కర్ రావు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాలపాత్రుడు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండ బాబు, యువ నాయకులు లకే సత్య నారాయణ పాత్రుడు, పాంగి నాగ భూషణం తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అనాథ సేవంకు దహన సంస్కారాలు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా, పార్వతీపురం, జగన్నాధపురం, గొదు ఏధి నివాసి కొత్త సూర్య మణి వారి భర్త కొత్త నారాయణరావు ను అనారోగ్య పరిస్థితులు గవర్నమెంట్ హాస్పిటల్ లో చేర్పించగా తేదీ గురువారం రాత్రి న మరణించారు . వృద్ధురాలైన కొత్త సూర్య మణి ఎటువంటి ఆధారము లేదని సహకరించమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మంచుపల్లి శ్రీరాములు కి తెలియజేయడం జరిగింది. ఈ విషయం స్పందించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు కొత్త వాగేశ్వరరావు తాను స్వయంగా పాల్గొని దహన సంస్కారాలకు అయిన ఖర్చును భరించినారు. బత్తుల దుర్గాప్రసాద్ బత్తుల రమేష్ కొంత ధన సహాయమును దహన సంస్కారాలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు బోటు రామకృష్ణ , తాడి రమేష్ (రిటైర్డ్ ఆర్మీ) , రెడ్ క్రాస్ వాలంటీర్ మిరియాల శ్రీను వాసు, అధికారి కళ్యాణ్ కుమార్, గెంబలి శివ, కృష్ణ , బత్తుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో శుక్రవారం ఉదయం పార్వతీపురం పురపాలక సంఘం, 8వ వార్డు సచివాలయం, బెలగాం ప్రాంతం, 15 & 16వ వార్డులలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే కొరదా గడపలను పూర్తి చేసెందుకే ప్రతీ ఒక్కరి గడప వద్దకు వెళ్లి ప్రజలను కలుసుకుని వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అందుతున్నవీ లేనిదీ అడిగి తెలుసుకుని, సమస్యలను సహితం తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలానే వారిని రాష్ట్ర సీఎం వైయస్ జగన్ ని మళ్లీ సీఎం గా ఆశీర్వదించాలని కోరుతూ వారి వద్ద నుంచి దీవెనలు స్వీకరించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ప్రజా ప్రతినిధులు మున్సిపల్ చైర్ పర్సన్ బి గౌరీశ్వరి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, స్థానిక వార్డు కౌన్సిలర్ సభ్యులు చీకటి అఖురాధ, సంఘంరెడ్డి లక్ష్మిపార్వతి లతో పాటు వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, అధికారులు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఏకలవ్య కు ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల లో జాప్యమెందుకో ?

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని నాలుగు ఏకలవ్య పాఠశాలల్లో ఉపాధ్యాయులు గా పనిచేయటానికి ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర కమిటీ సభ్యులు పాలక రంజిత్, సాయిబాబా లు కోరారు.సెప్టెంబర్ 16,17 తేదీల్లో డెమో, ఇంటర్వ్యూ లు ముగిసిందని అయినా ఉరోజుకు ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల చేయకపోవడం తో నియామకాలపై అనేక అనుమానాలు, సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే జూలై నుండి ఉపాధ్యాయులు లేక ఏకలవ్య పాఠశాలల్లో విద్యాబోధన కూడా లేని పరిస్థితి ఏర్పడింది. కనుక అదికారులు తక్షణమే ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల చేయాలని, నియామకాలు చేపట్టాలని కోరుతున్నం. ఉపాధ్యాయులు లేకుండా 6 పశరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు సీ.టీ.ఎస్సీ సిలబస్ గిరిజన పిల్లలని చేర్చుకుని ఉపాధ్యాయులు లేకుండా విద్య కు దూరం చేస్తున్నారు . కాపున ఉపాధ్యాయులను నియమిస్తారా ..మా పిల్లల ను ప్రత్యమ్నాయంగా వేరే పాఠశాల కు పంపిస్తారా..అని కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేయుటకు పిల్లలు ,వారి తల్లిదండ్రులు ,నియామకం కోసం వేచిఉన్న ఉపాధ్యాయులు అందరూ సోమవారం వ తే ది 17 ఉదయం10గంటల కు కలెక్టర్ కార్యాలయానికి రావాలని కోరుతున్నం. "మన పిల్లల భవిష్యత్ ను మనమే కాపాడుకోవాలి

జిల్లా కలెక్టర్ ను కలిసిన ఐటిడిఏ పిఓ

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సి.విష్ణు చరణ్ జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శు క్రవారం జిల్లా కలెక్టర్ ను కలుసుకున్న ప్రాజెక్టు అధికారిని ఐటిడిఏ అభివృద్ధిలో మరింత ముందడుగు వేయిం చాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

విష్ణు చరణ్ నరసాపురం సబ్ కలెక్టర్ గా చేస్తూ ఐటిలో ప్రాజెక్టు అధికారిగా వచ్చారు.

నిద్రపోకుండా 30 రోజులు ఉండగలరా..?

ఐదుగురు ఖైదీలపై శాస్త్రవేత్తల రహస్య ప్రయోగం

69 ఏళ్ల తర్వాత బయటపడిన దారుణం

ప్రస్తుతం టెక్నాలజీ ఎంతో అభివృద్ధి చెందినా.. ఇప్పటికీ వివిధ అంశాలపై పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. కొత్త రకం వ్యాధులు బయటపడిన సమయంలో వాటిని ఎదుర్కొనేందుకు కూడా శాస్త్రవేత్తలు అనేక పరిశోధనలు చేస్తుంటారు. అయితే ఇందుకోసం జంతువులను వినియోగించడం అందరికీ తెలిసిందే. కరోనా వ్యాక్సిన్ తయారు చేసినప్పుడు కూడా.. ముందుగా దాన్ని ఎలుకలు, కోతులపై ప్రయోగించారు. ఆ తర్వాతే మనుషులకు అందించారు. ముందుగా మనుషులపై ప్రయోగిస్తే.. ప్రయోగం విఫలమైన సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. అందుకే ఎలుకలు, కోతులు, కుక్కలపై పరీక్షిస్తుంటారు. అయితే చాలా ఏళ్ల క్రితం మనుషులపై ఓ రహస్య ప్రయోగం జరిగిందని చాలా మందికి తెలీదు. నిండ్రపోకుండా 30రోజులు ఉండగలరా..? ఇదే అంశంపై శాస్త్రవేత్తలు ఐదుగురు ఖైదీలపై ప్రయోగం చేశారు. 69ఏళ్ల తర్వాత బయటపడిన దారుణం ఏంటంటే..

రెండో ప్రపంచ యుద్ధం జరుగుతున్న సమయంలో.. అంటే 1940లలో ఈ వినూత్న ప్రయోగం జరిగింది. ఆ సమయంలో రష్యా.. పలు శత్రు దేశాలను ఓడించి.. అక్కడి సైనికులు, ప్రజలను బంధీలుగా చేసుకుంది. అప్పట్లో రష్యన్ శాస్త్రవేత్తలకు (=బంంఱుుంఱ ఎఱిఎతశ్రీఱర్)... మనిషి నిద్ర లేకుండా జీవించగలడా అనే విషయంపై సందేహం కలిగింది. ఎలాగైనా దీనిపై పరిశోధనలు చేయాలని భావించారు. ఈ ప్రయోగం ఫలిస్తే.. తమ సైనికులు నిద్ర లేకుండా యుద్ధం చేస్తారనేది వారి భావన. అయితే ఈ ప్రయోగం కోసం వారి వద్ద బంధీలుగా ఉన్న ఖైదీలను వినియోగించుకోవాలని నిర్ణయించుకున్నారు. వారి ముందు ఈ ఆలోచన ఉంచి.. ఎవరైతే ఈ ప్రయోగానికి ఒప్పుకొంటే, వారిని విడుదల చేస్తామంటూ షరతు పెట్టారు. అయితే దీనికి ఎవరూ ముందుకు రాకున్నా.. వారిలో ఓ ఐదుగురు మాత్రం అంగీకరించారు. దీంతో పరిశోధనను మొదలు పెట్టారు.

ఈ ప్రయోగం కోసం ఓ చాంబర్‌ను సిద్ధం చేశారు. అందులో ఖైదీలకు అవసరమైనవన్నీ అందుబాటులో ఉంచారు. లోపల వారి కార్యకలాపాలను తెలుసుకునేందుకు మొత్తం కెమెరాలను ఏర్పాటు చేశారు. గది మొత్తాన్ని ప్రత్యేకమైన గాజుతో తయారు చేయించారు. తద్వారా లోపలున్న వారికి బయట ఉన్న వారు కనిపించే అవకాశం ఉండదు. బయటి వారికి మాత్రం లోపల ఏం జరుగుతుందో తెలుస్తుంది. దీంతో పాటూ శాస్త్రవేత్తలు బయట నుంచి చెప్పే సూచనలను వినేలా మైక్రోఫోన్లను కూడా ఏర్పాటు చేశారు. అలాగే ఆక్సిజన్‌తో పాటూ ప్రత్యేక రకమైన వాయువును విడుదల చేశారు. దీని వల్ల ఖైదీలు నిద్రపోవాలని అనుకున్నా సాధ్యం కాదు. ఏర్పాట్లు చేసిన అనంతరం ఐదుగురు ఖైదీలను ఆ గదిలోకి పంపించి తాళం వేశారు.

మొదటి రోజు వారంతా సాధారణంగా భోజనం చేసి, హుషారుగా గడిపారు. రెండో రోజు కూడా హుషారుగానే కనిపిస్తూ.. శాస్త్రవేత్తలకు తమ పరిస్థితిని వివరించడంతో పాటూ వారు చెప్పే సూచనను కూడా పాటించారు. అయితే మూడో రోజు మాత్రం ఖైదీలు కాస్త అలసిపోయినట్లు కనిపించారు. నాలుగో రోజు వారి కళ్లు అలసిపోయినట్లు కనిపించాయి. అయితే గ్యాస్ కారణంగా వారికి నిద్ర మాత్రం రాలేదు. కానీ ఐదో రోజు మాత్రం ఖైదీలు వారిలో వారే ఏవేవో మాటలు మాట్లాడుకుంటున్నారు. శాస్త్రవేత్తల మాటలను అర్థం చేసుకునే స్థితిలో లేరని తెలుసుకున్నారు. అయినా పరిశోధనను మాత్రం ఆపలేదు.

ఇక ఆరు, ఏడు, ఎనిమిదవ రోజు వారి పరిస్థితి మరింత దిగజారడం ప్రారంభించింది. నిద్రపోవాలని ఎంత ప్రయత్నించినా ఏలు కాలేదు. ఇలా ఎనిమిది రోజులు పూర్తయ్యాయి. తొమ్మిదో రోజు ఐదుగురిలో ఓ ఖైదీ పిచ్చిపిచ్చిగా ప్రవర్తించడం మొదలెట్టాడు. గట్టిగా అరుస్తూ ఏదో చెప్పాలని ప్రయత్నించాడు. కానీ శాస్త్రవేత్తల మాటలు మాత్రం వారికి అర్థం కాలేదు. విచిత్రమైన విషయం ఏంటంటే.. ఆ ఖైదీ అంతగా అరుస్తున్నా, పక్కనున్న ఖైదీలు మాత్రం ఏమీ జరగనట్లుగా మైనంగా ఉండడం కనిపించింది. ఇలా కొన్ని గంటల తర్వాత ఆ ఖైదీ గొంతు ఒక్కసారిగా ఆగిపోయింది. ఆక్సిజన్ స్థాయి బాగున్నా, అంతా ఊపిరి తీసుకుంటున్నా ఇలా ఎందుకు జరుగుతోందని శాస్త్రవేత్తలకు అనుమానం పచ్చింది. ప్రయోగాన్ని అంతటితో ఆపేయాలని భావించినా.. ఈ ప్రయోగాన్ని పర్యవేక్షిస్తున్న కమాండర్ మాత్రం ఒప్పుకోలేదు.

పదో రోజు నుంచి పరిస్థితి దారుణంగా మారింది. 13 రోజు వచ్చేసరికి ఖైదీల్లో ఎలాంటి కదలికలూ లేకపోవడంతో అంతా చనిపోయారని భావించారు. అయితే 15 రోజు వచ్చే సరికి లోపల ఏం జరుగుతుందో తెలుసుకోవాలని శాస్త్రవేత్తలు భావించారు. తలుపులు తీయగానే.. బయటికి వచ్చే ప్రయత్నం చేస్తే కాల్చేస్తామంటూ బెదిరించి లోపలికి వెళ్లారు. అయితే లోపలికి వెళ్లగానే ఆశ్చర్యకరంగా అంతా బతికే ఉన్నారు. దీనికితోడు తాము లోపలే ఉంటామంటూ చెప్పడంతో అంతా ఆశ్చర్యపోయారు. మరోవైపు గదిలో నేల, గోడలపై రక్తం ఉండడం చూసి శాస్త్రవేత్తలు షాక్ అయ్యారు. ఖైదీలు ఒకరి మాంసాన్ని ఒకరు కొరికి తిన్నట్లుగా గుర్తించారు. తర్వాత తలుపులు వేసి, వారంతా బయటికి వచ్చారు. అయితే కాసేపటికి గ్యాస్ ఆఫ్ చేయడంతో వారిలో ఓ ఖైదీ చనిపోయాడు. అతడి మృతదేహాన్ని బయటికి తీసిన అనంతరం.. ప్రయోగాన్ని ఆపేయాలని భావించినా.. కమాండర్ మాత్రం అంగీకరించలేదు.

తర్వాత ఖైదీలతో పాటూ ఓ శాస్త్రవేత్తను వారితో లోపల ఉంచాలని కమాండర్ భావించాడు. ఇందుకు ఎవరూ ఒప్పుకోకపోవడంతో వారిలో ఒకరిని కాల్చి చంపారు. చివరకు ఒక శాస్త్రవేత్తను బలవంతంగా లోపలికి పంపించారు. అయితే లోపల ఖైదీలతో ఉన్న శాస్త్రవేత్త.. కాసేపటికే భయభ్రాంతులకు గురయ్యాడు. ఖైదీలంతా చిత్రవిచిత్రంగా ప్రవర్తించడం మొదలెట్టారు. చివరకు వారిని బయటికి తీసి, చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ వారిలో ముగ్గురు చనిపోయారు. చికిత్స అనంతరం గదిలోకి వెళ్లనని ఉన్న ఒక్క ఖైదీ పట్టుబట్టడంతో 16వ రోజు అతన్ని లోపలికి పంపించారు. అయితే గదిలో అతడి వింత ప్రవర్తనను చూసి శాస్త్రవేత్త భయపడ్డాడు. చివరికి అతన్ని చంపేయడమే మేలని భావించి కాల్చి చంపేశారు. ఇలా ఆ ప్రయోగానికి ఫుల్‌స్టాప్ పడింది. అయితే ఈ ప్రయోగం గురించి 2009 వరకూ ఎవరికీ తెలియదు. క్రిప్‌పాస్తా అనే వెబ్‌సైట్ మొదటిసారిగా ఈ ప్రయోగం గురించి కథనం రాచడంతో వెలుగులోకి వచ్చింది. అయితే ఈ కథనాలను రష్యా మాత్రం ఖండిస్తోంది. తాము ఎలాంటి ప్రయోగాలూ చేయలేదంటూ చెప్పుకొస్తోంది.

15వ తేదీన జరిగే విశాఖ గర్జన సభను విజయవంతం చేయండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈనెల 15వ తేదీన జరిగే విశాఖ గర్జన సభను విజయవంతం చేయాలని విశాఖ ప్రథమ పౌరురాలు గొలగాని వారి వెంకట కుమారి పత్రికా ప్రకటన ద్వారా నగర ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికేంద్రీకరణ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అందుకు నగర ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ సెక్టార్ ఉద్యోగులు పారిశ్రామికవేత్తలు వివిధ స్వచ్ఛంద సంస్థలు వెల్ఫేర్ సంఘాలు అన్ని రాజకీయ పక్షాలు స్వచ్ఛందంగా పాల్గొని ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు వారి పై అధికారుల అనుమతులు తీసుకుని విశాఖ గర్జన సభలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఉత్తరాంధ్ర అభివృద్ధిలో చాలా వెనకబడి ఉందని ఉత్తరాంధ్ర ప్రజల వలసలను ఆపేందుకు విశాఖను పరిపాలనా రాజధానిగా చేయాలని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారని, అందుకు నగర ప్రజల సహకారం అవసరమని తెలిపారు. కావున ఈనెల 15వ తేదీన జరిగే విశాఖ గర్జన మహాసభకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

విశాఖలో రెండు భాగాలుగా బాహుబలుడు పద్య నాటకం

కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): సుబ్బరాజు నాట్య కళాపరిషత్ తిరుపతి వారు స్వర్ణ కిరీటధారి, స్వర్ణ కంకణధారి, అయిన కోనేటి సుబ్బరాజు దర్శకత్వంలో తమ సంస్థ 59వ వారి వార్షిక కళోత్సావాలను ఈ నెల 15, 16 తేదీలలో విశాఖపట్నం కళాభారతి ఏసి ఆడిటోరియంలో బాహుబలుడు పద్య నాటకాన్ని సుమారు 30 మంది కళాకారులు చే రెండు భాగాలుగా రెండు రోజుల పాటు ఉచితంగా రోజూ సాయంత్రం 6 గంటలకు ప్రదర్శించనున్నారు. ఒకొక్క భాగం సుమారు 3 గంటలకు ఉంటుంది. కావున ఆశక్తి గల నాటకాభిమానులందరూ మాన్యులు ధరించి వచ్చేయాలని స్థానిక సమన్వయకర్తలు బాదంగీర్ సాయి, కళాభారతి రమేష్, బొడ్డేటి జగత్ రావు ఓ ప్రకటన లో మీడియాకు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

పాడేరు, (విశాఖ సమాచారమ్): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతోందని పాడేరు శాసనసభ్యులు శ్రీమతి కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహణకు పిలుపునిచ్చినప్పటి నుంచీ నియోజకవర్గంలో ప్రతి మండలంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. జి మాడుగుల మండలం రచ్చపల్లి, ఎం.నిట్టూపుట్టు, శంకుశమామిడి పూలగొంది, రోలంగిపుట్టు, బీరం గ్రామాల్లో గౌరవ శాసనసభ్యులుశ్రీమతి కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి గారు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 196 గడపలను భాగ్యలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునే అవకాశం ఏర్పడిందని భాగ్యలక్ష్మి గారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల ద్వారా తెలుసుకున్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం, దీర్ఘకాలిక, ఆర్థిక వ్యవహారాలతో కూడినటువంటి వాటిని పరిష్కారానికి ఉన్నతాధికారులకు సిఫార్సు చేయడం... పరిష్కారానికి కృషి చేయడం వంటివి చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వం చెప్పినవి... చెప్పనవి కూడా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అవి ప్రజలకు ఏ విధంగా చేరుతున్నాయన్న విషయాల్ని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా తెలుసుకోగలుగుతున్నామని ఆమె స్పష్టం చేశారు. గడపగడపకు వెళ్లిన ప్రతిచోటా అపూర్వ స్పందన లభిస్తుందని భాగ్యలక్ష్మి అన్నారు. ప్రజల నుంచి మరోసారి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపు ఎక్కువగా వినిపిస్తుందని ఆమె పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా పాడేరు నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆమె తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు గిరిజన పక్షపాతి అని, స్వతంత్రం వచ్చి 75 ఏళ్లయిన ఈ నాటికీ గిరిజనులకు మేలు చేసిన నాయకులు కేవలం మహనేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి, ఆయన తర్వాత తన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.

రూ.2.20లక్షల మొబైల్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు

అరకులోయ, (విశాఖ సమాచారమ్): పెదలబుడు పంచాయతీ పరిధిలో ఇక నుంచి తాగునీటి సమస్యకు చెక్ పెట్టారు సర్పంచ్ పెబ్బెలి దానుబాబు. పంచాయతీకి చెందిన రూ.2.20లక్షల సాధారణ నిధులతో మొబైల్ వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. ఈ ట్యాంక్‌ను శుక్రవారం ఎమ్మెల్యే పాల్గుణ, సర్పంచ్ పెబ్బె దానుబాబుల సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దానుబాబు మాట్లాడుతూ పెదలబుడు పంచాయతీ పరిధిలో 22 గ్రామాల్లోనూ, అరకు టౌన్ షిప్‌లోనూ ఇలా ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చూడాలన్న ఉద్దేశంతోనే ఈ మొబైల్ వాటర్ ట్యాంక్‌ను తీసుకొచ్చామని వెల్లడించారు. పంచాయతీలో నిధులు లేక ఇబ్బందులు పడుతున్నా సరే ప్రజా అవసరాలను తీర్చడమే ప్రథమ కర్తవ్యంగా భావించి కష్టమైనా సరే ఈ మొబైల్ వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. అరకు, అరకు టౌన్‌షిప్‌లో ఎవరికీ తాగునీటి సమస్య రావనివ్వబోమని ఆయన చెప్పారు. ఈ మొబైల్ వాటర్‌ను గతంలోనే తీసుకురావాలని భావించినా నిధుల కొరతతో తీసుకురాలేకపోయామని చెప్పారు. ఈయనకు మందు శాసన సభ్యులు చెట్టి పాల్గుణ మాట్లాడుతూ వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించడం శుభపరిణామని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి తానొప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉపారాణి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ శోభా సోమేశ్వరి, ఎంపీటీసీలు భీంరాజు, శత్రుగుణ, ఉప సర్పంచ్ విజయనిర్మల, సోమరాజు, త్రినాథ్, అర్కే, ఎల్ బీ కిరణ్, సుమిత్ర ,సీమోన్, సహదేవ్, టీడీపీ నాయకులు కిల్లో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బయ్యవరం రెవెన్యూ భూముల్లో తెలుగుదేశం శ్రేణుల నిరసన

విశాఖ గర్జన కాదు విశాఖ ఆర్జన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కసింకోట మండలం బయ్యవరం రెవెన్యూ భూములలో సేవ్ ఉత్తరాంధ్ర సేవ్ విశాఖపట్నం నినాదంతో అనకాపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యుడు పీలా గోవింద సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ శ్రేణులతో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. కబ్జాకు గురైన దళిత రైతుల భూములోళ్కి ఆయన వెళుతుండగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. దాంతో పోలీసుల తీరుకు దర్శిస్తూ అక్కడే బయట నుంచి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పీలా మాట్లాడుతూ వైకాపా నాయకులది విశాఖ గర్జన కాదు విశాఖ ఆర్జన అని విమర్శించారు

సేవ్ ఉత్తరాంధ్ర-సేవ్ విశాఖపట్నంమే మా నినాదం.మొన్న బుషి కొండా,నిన్న బయ్యవరం భూములు,ఇప్పుడు దశపల్లా భూములు ఇంకెన్నాళ్లు వైకాపా నిరంకుశ పాలన అన్నారు

వైకాపా నాయకుల వలన విశాఖ ప్రజలకు తమ అస్తులపై భయం పట్టుకుంది.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖ పై పగబట్టారు. అందుకే విశాఖప్రజల భూములను దోచుకుంటున్నారు అన్నారు.ఇన్సైడర్ ట్రేడింగ్ అమరావతిలో కాదు అసలైన ఇన్సైడర్ ట్రేడింగ్ విశాఖపట్నంలో జరిగింది.రోడ్డుపై గోతులు పూడ్చలేని వారు మూడు రాజధానులు కడతామంటే నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు.బయ్యవరం భూములలో ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రి ఎందుకు మాట్లాడడం లేదు.విన్నన్నపేటపేటలో దళితుల భూములను బలవంతంగా లాక్కున్నా ప్రభుత్వానికి ఎటువంటి స్పందన లేదు.ఇప్పటి వరకు ఇక్కడకు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ గాని ఎందుకు రాలేదు అని ఆయన ప్రశ్నించారు.విన్నన్నపేట భూములలో సూత్రధారి ఐన మంత్రి అమర్నాథ్ ని కేబినెట్ నుండి భర్తరఫ్ చేయాలి అని డిమాండ్ చేశారు.

వాగులు,కొండలను మింగేస్తున్నా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఏం చేస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్ల సురేంద్ర కోట్ల బాలాజి పచ్చికూర రాము, వేగి గోపి ఉగ్గిన రమణమూర్తి సబ్బవరపు గణేష్ పెద్ద సంఖ్యలో నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు 85 వినతులు

పాడేరు, (విశాఖ సమాచారమ్): సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన స్పందనకు 85 ఫిర్యాదులు అందాయి. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. వినతి పత్రాలను సంబంధిత అధికారులకు ఇచ్చి పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసారు. జి.మాడుగుల మండలం పెదలువ్వాసింగ్ గ్రామస్తుడు కోరాబు బొంజు నాయుడు వికలాంగు పింఛను, రేషన్ కార్డు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. జి.మాడుగుల మండలం జి. ఎం. కొత్తూరు గ్రామానికి చెందిన కుంతూరు రాధమ్మ 2022 సంవత్సరానికి అమ్మ ఒడి డబ్బులు రాలేదని, మంజూరు చేయాలని కోరారు. జి.కె. వీధి మండలం సంకాడ గ్రామానికి చెందిన టొల్లల సోమలింగం సర్వే నెంబరు 20/3లో తన జిరాయితీ భూమి జాతీయ రహదారి నిర్మాణంలో నష్టపోతున్నానని, నష్ట పరిహారం. మంజూరు చేయాలని వినతిపత్రం లో పేర్కొన్నారు. అనంతగిరి మండలం పెద్దబిడ్డ పంచాయతీ డి. బందవలస గ్రామంలో సీ.హెచ్. డబ్బాన్లను నియమించాలని పట్టం జగ్గారావు, రామన్న తదితరులు వినతి పత్రం సమర్పించారు. జి.మాడుగుల మండలం వంతాల పంచాయతీ సిరిపురం గ్రామస్తులు జి. సుబ్బారావు, వంతల రంబో, గాంధీనగరంకు చెందిన పొంగిపూలు, పొంగి చందు అర్ ఓ ఎఫ్ పత్రాలు మంజూరు చేయాలని కోరారు. జి.మాడుగుల మండలం సాలభం కాలనీలో మినీ అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని కుడుముల అది లక్ష్మి వినతి పత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ బి. దయానిధి, ఐ టి డి ఏ ఏపి ఓ (జనరల్) వి ఎస్ ప్రభాకర రావు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డివి ఆర్.ఎం రాజు, పంచాయతీ రాజ్ ఇ ఇ లు, కె. లావణ్య కుమార్, కొండయ్య పడాల్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, జిల్లా పంచాయతీ అధికారి కొండల రావు, డి విజనల్ పంచాయతీ అధికారి ఏ ఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

గిరిజన నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళా పోస్టర్లు శుక్రవారం ఐటిడి ఏ సమావేశ మందిరం కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంపచోడవరం డివిజన్ లోని మారేడు మిల్లి యూత్ శిక్షణా కేంద్రంలో ఈనెల 21 వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. పదవ తరగతి, డిగ్రీ, ఇంజనీరింగ్ డిప్లొమా విద్యార్థులు హాజరు కావచ్చన్నారు. వరుణ్ మోటార్సు, అమర్ రాజ బ్యాటరీస్, ముత్తూట్ ఫైనాన్స్ వంటి 16 సంస్థలు జాబ్ మేళాలో పాల్గొంటున్నారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ బి. దయానిధి, ఐటిడిఏ ఏపిఓ (జనరల్) వి ఎస్ ప్రభాకర రావు, ఏపి ఎస్ ఎస్ డి సి, డి ఎస్ డి ఓ రోహిణి, కో ఆర్డినేటర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా తయారీ, విక్రయాల్లో నిబంధనలు కచ్చితంగా పాటించాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): దీపావళి సందర్భంగా బాణసంచా తయారీ, విక్రయాల్లో రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని.. ఎవరైనా ఉల్లంఘనలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని, కేసులు నమోదు చేయనున్నట్లు కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ స్పష్టం చేశారు. దీపావళి పండగ నేపథ్యంలో బాణసంచా తయారీ, విక్రయాలకు ఇచ్చే తాత్కాలిక లైసెన్సులు, విక్రయాల సందర్భంగా దుకాణ యజమానులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వివిధ సమస్యలు శాఖల తనిఖీలు తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ ఇలక్కియ శుక్రవారం వర్చువల్‌గా రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, విపత్తు నిర్వహణ, కార్మిక, మున్సిపల్, పంచాయతీరాజ్, ఆరోగ్య తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ నెల 23, 24వ తేదీల్లో రెండు రోజుల పాటు మాత్రమే బాణసంచా విక్రయాలకు అనుమతి ఉంటుందని.. విక్రయాల కోసం వచ్చే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ఆర్‌డీవోలు అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విక్రయాలు జరపొచ్చన్నారు. దుకాణాలు ఏర్పాటుచేసేందుకు అనువైన స్థలాలను గుర్తించి.. విక్రయాలు సజావుగా సాగేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. దుకాణానికి దుకాణానికి మధ్య కచ్చితంగా మూడు మీటర్ల దూరం ఉండాలని.. ఒక క్లస్టర్‌లో గరిష్టంగా 50 దుకాణాలు మాత్రమే ఏర్పాటు చేసేందుకు అవకాశముందన్నారు. అధికారులు మార్కు చేసి ఇచ్చిన చోట మాత్రమే దుకాణాలు ఏర్పాటుచేసుకోవాల్సి ఉంటుందన్నారు. అగ్నిమాపక వాహనాలు, అంబులెన్సులు వంటివి వచ్చి వెళ్లేందుకు అనువుగా రహదారులు ఉండేలా చూడాలన్నారు. విక్రయాలు జరిపే చోట అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోకుండా పటిష్ట జాగ్రత్తలు తీసుకోవాలని.. ప్రతి షాపు వద్ద ఇసుక బకెట్లు, డ్రమ్ములో నీరు వంటివి ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రతి దుకాణం వద్ద నో స్మోక్ బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు. డివిజన్, మండలస్థాయిలో ప్రత్యేక తనిఖీ బృందాలు ఏర్పాటుచేయాలని.. రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బాణసంచా తయారీ, విక్రయ కేంద్రాల్లో చిన్నపిల్లలను పనిలో పెట్టకూడదని.. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. రాత్రి పది గంటల తర్వాత

ప్రజలు ఎవరూ శబ్దం వచ్చే బాణసంచా ఉపయోగించకూడదని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ వెల్లడించారు. ప్రజా ప్రయోజనాల కోసం నిర్దేశించిన ఈ నిబంధలను పాటిస్తూ ప్రజలు ఆనందోత్సాహాలతో పండగ జరుపుకోవాలని సూచించారు. సమావేశంలో కాకినాడ ఆర్‌డీవో బీవీ రమణ, పెద్దాపురం ఆర్‌డీవో జె.సీతారామారావు, ఇన్‌ఛార్జ్ డీసీపీ ఎ.వెంకటలక్ష్మి, జిల్లా అగ్నిమాపక అధికారి ఎన్.నురేంద్ర, వివిధ మున్సిపాలిటీల కమిషనర్లు, మండలాల తహసీల్దార్లు, పోలీస్, విపత్తు నిర్వహణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

శాశ్వత భవనాల పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి : కలెక్టర్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్న గృహాలు, ప్రభుత్వ శాశ్వత భవనాల పనులపై ప్రత్యేక దృష్టిసారించి వినియోగంలో తీసుకు వచ్చే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టరు డా కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు.

శుక్రవారం ఉదయం కాకినాడ కలెక్టరేట్ లో కాకినాడ, పెద్దాపురం డివిజన్ పరిధిలోని హౌసింగ్, పీఆర్ బిల్డింగ్, హౌసింగ్ లేఔట్లు, అప్రోచ్ రోడ్లు, ఎస్ డబ్ల్యూ పిసి, ఎస్.హెచ్. జి రుణాలు మంజూరు, తదితర అంశాలపై జిల్లా కలెక్టరు కృతికా శుక్లా, హౌసింగ్, డ్వామా, ఆర్డబ్ల్యూఎస్ ఇతర జిల్లా అధికారులతో పాటు కాకినాడ, పెద్దాపురం డివిజన్లు వారిగా అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవో హౌసింగ్, పీఆర్ ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకం కింద చేపట్టిన గృహ నిర్మాణాలతో పాటు ప్రభుత్వ శాశ్వత భవనాలైన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలు ఫినిషింగ్ స్టేజ్ లో ఉన్న వాటిని నెల రోజులలో మిగిలిన పనులు పూర్తి చేసుకుని ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చే విధంగా చూడాలన్నారు. గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ కార్యదర్శులు హౌసింగ్ కు సంబంధించిన స్టేజ్ కన్వర్షన్ వివరాలు యాప్ లో సక్రమంగా నమోదు చేయాలన్నారు. గ్రామాల్లో ఎన్.డబ్ల్యూ.పిసి కేంద్రాల ద్వారా వర్మి కంపోస్ట్ తయారీకి చర్యలు చేపట్టాలన్నారు. ప్రాముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు అనుసరించి నవంబర్ 1 నుంచి అమలు చేయనున్న ప్లాస్టిల నిషేధంపై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని, ఇప్పటికే క్షేత్రస్థాయి ప్రభుత్వ కార్యాలయలలో ఉన్న ప్లాస్టీల తొలగింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టరు అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో హౌసింగ్ పీడీ బి సుధాకర్ పట్నాయక్, డ్వామా పీడీ ఇంచార్జ్ డీపీఓ ఎ.వెంకటలక్ష్మి, కాకినాడ పెద్దాపురం డీఎల్డీవోలు పి.నారాయణ మూర్తి, కె.ఎన్.వి ప్రసాదు రావు హౌసింగ్, పీఆర్ డీఈ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెన్నా నదిలో ఐదుగురు వ్యక్తులు గల్లంతు

కడప: ప్రొద్దుటూరులోని పెన్నా నదిలో ఐదుగురు వ్యక్తులు గల్లంతయ్యారు. వారు కమలాపురం మండలం, కంచన్నగారిపల్లె దగ్గర చెట్లను పట్టుకుని సాయం కోసం ఎదురు చూస్తున్నట్లు అధికారులు, పోలీసులు గుర్తించారు. వారిని రక్షించేందుకు పోలీసులు, ఫైర్ సిబ్బంది బోట్లతో రంగంలోకి దిగారు. ఎగువ ప్రాంతాల్లో భారీవర్షాల కారణంగా కడప జిల్లాలో ఉధృతంగా పెన్నా, కుందూ నదులు ప్రవహిస్తున్నాయి. కడప జిల్లా, జమ్మలమడుగు డివిజన్‌లో కుండపోత వర్షం కురిసింది. గురువారం తెల్లవారుజామున భారీ వర్షం కురవడంతో అంతా జలమయమైంది. ఎక్కడ చూసినా నీళ్లు పొంగి పొర్లాయి. వరద నీరు పెరగడంతో కుందూ పొటెత్తింది. నెమళ్లదిన్నె వంతెనపై రెండు అడుగుల మేర ప్రవాహం పెరిగి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. ఖరీఫ్ పంటలకు ప్రాణం పోస్తుందని ఆశించిన వర్షం రైతాంగానికి అపార నష్టాన్ని మిగల్చింది. పెద్దముడియంలో పాటు ఎగువప్రాంతాల్లో కురిసిన భారీ వర్షానికి కుందూ నది ఉధృతంగా పారుతోంది. నెమళ్లదిన్నె వంతెనపై రెండు అడుగుల మేర ప్రవాహం పెరిగి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. పెద్ద పసుపుల నుంచి ఉలవపల్లె, పాలేరు నుంచి పెద్దముడియం, చిన్నపసుపుల నుంచి జమ్మలమడుగు, ఎన్.కొట్టాలపల్లె ఇలా.. పలు గ్రామాల మధ్య వంతెనలు పొంగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షంతో గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపించాయి. పలుచోట్ల ఇళ్లలోకి వర్షం నీరు వచ్చింది. పెద్దపసుపులలోని పలు అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాల ఆవరణంలోకి వర్షం నీరు చేరింది. అలాగే విద్యుత్ అంతరాయం కూడా తలెత్తింది. గురువారం సాయంత్రం వరకు విద్యుత్ పునరుద్ధరణ జరగక జనం అవస్థలు పడ్డారు. భారీ వర్షం కారణంగా పంట పొలాలన్నీ నీట మునిగాయి. ముఖ్యంగా పత్తి, జొన్న, మినుము, పెసర, సోయాబీన్ తదితర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎస్ఐ శ్రీనివాసులు నెమళ్లదిన్నె కుందూ వద్ద పరిస్థితి సమీక్షించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అలాగే తహసీల్దారు జ్యోతి రత్నకుమారి సిబ్బందిని అప్రమత్తం చేసి తీసుకోవాల్సిన చర్యలను ఆదేశించారు. మండలంలో గురువారం 72 మిమీ వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు.

ఆర్కిటెక్చర్ ఇంటీరియర్స్ మెటీరియల్స్ ఎక్స్ పో

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ వారు గడచిన 16 సంవత్సరాలుగా విశాఖపట్నం నగరంలో బిల్డింగ్ మెటీరియల్ ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ నందు ఆర్కిటెక్చర్ మరియు ఇంటీరియర్స్ లకు సంబంధించిన సామగ్రిని ప్రదర్శించు ప్రత్యేకమైన అతి భారీ ఎక్స్ పో. తమ సంప్రదాయం ప్రకారం ఈ సంవత్సరం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్, విశాఖపట్నం వారు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ వారి సహకారం తో ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని ఆర్కిటెక్ట్ లను మరియు అందుకు సంబంధించిన నిపుణులను అందరిని ఒకే వేదిక పైకి తీసుకురావటం మరియు ఇందుకు సంబంధించిన వివిధ సమస్యలను ఇబ్బందులు మరియు వాటికి సంబంధించిన పరిష్కారాలు గురించి చర్చలు జరపటం మరియు ఈ రంగంలో ఇటీవల కాలంలో వస్తున్న సాంకేతిక మార్పులు పట్ల అవగాహన కల్పించటం ఈ ప్రదర్శన ప్రధాన ఉద్దేశ్యం అని నిర్వాహకులు వివరించారు.

ఈ ప్రదర్శనను అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించాలని మేము భావిస్తాము మరియు అందుకు అనుగుణంగా 2016, 2017 మరియు 2019 సంవత్సరాలలో నిర్వహించిన ప్రదర్శనలు విజయవంతమైనవి. అదే స్ఫూరితో ఈ ఏడాది అంతర్జాతీయ స్థాయికి అనువైన నోవాటెల్ హోటెల్, విశాఖపట్నం నందు ఈ ప్రదర్శనను ఈ నెల (అక్టోబర్ 14, 15 మరియు 16 తేదీలలో మూడు రోజులు పాటు నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నాము. ఈ ప్రదర్శనలో 50 పైగా స్టాల్స్ మరియు 35 పైగా ప్రదర్శకులు తమ ఉత్తమమైన ఉత్పాదనలను ప్రదర్శిస్తున్నారు. వీటిలో దిగుమతి చేసుకున్న మార్బల్ (పాలరాయి), విలాసవంతమైన మరియు ఆకర్షణీయమైన మాడ్యులర్ ఫర్నిచర్, గృహ ఫర్నిషింగ్స్, గృహ ఆటోమేషన్ పరిష్కారాలు, లైటింగ్, ఎయిర్ కండీషనింగ్, బాత్ రూమ్ ఫిట్టింగ్స్ మరియు ఇతర అధునాతన ఉపకరణాలు వగైరా ఎన్నెన్నో ప్రదర్శించబడతాయి.

ఈ ప్రదర్శన ద్వారా భవన నిర్మాణ సామగ్రి నందలి నవీన పోకడలు మరియు సామగ్రి నాణ్యత ప్రమాణాలు పట్ల విశాఖ నగర వాసులకు సరియైన అవగాహన కల్పించాలని మేము ఆశిస్తున్నాము. ఈ ప్రదర్శనలో విశాఖపట్నం లోని ఆర్కిటెక్ట్ కళాశాల విద్యార్థుల పోటీ తత్వం మరియు ఆర్కిటెక్చర్ మరియు డిజైన్స్ గురించి అవగాహన పెంపొందించు దిశగా ప్రముఖ ఆర్కిటెక్ట్ ప్రాజెక్టులను ప్రదర్శిస్తారు.

దాబుగుడ కొండ జోలికొస్తే ఖబడ్దార్

అరకులోయ, (విశాఖ సమాచారమ్): అరకు వేలి మండలం మాదల గ్రామపంచాయతీకి చెందిన తోటవలస దాబుగుడ మధ్య ఉన్న క్వార్ట్ కొండ తవ్వకాలు చేపట్టాలని 2019 సంవత్సరంలో అధికార పార్టీ నాయకులు అందదందలతో సర్వే నిర్వహించి దాబుగుడా గ్రామస్తులకు తెలియకుండా చుట్టు పక్కల ఉన్న గ్రామస్తులను తెలియకుండా దొంగ సంతకాలు పెట్టి తీయాలని ప్రయత్నం చేశారు ఈ కొండవలన మాదల పంచాయతీ పరిధిలో గల, 9 గ్రామాల నష్టపోతాయని మంచినీరు అపారమైన పంట పొలాలు భూములు తీవ్రంగా నష్టపోతాయని ప్రజలు ఈ చుట్టూ పక్కల ఉన్న ప్రజలు పోరాటం ఫలితంగా అప్పుడున్న తహసిల్దారు తాత్కాలికంగా సర్వే నిలిపివేయడం జరిగింది ఈమధ్య కాలంలో అధికార పార్టీకి చెందిన నాయకులు ఆ కొండ పరిధిలో ఉన్న భూమి గల వ్యక్తులను మీరు సంతకం పెట్టాలని పెట్టకపోతే మేం బలవంతంగా తీస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు మాకు ప్రభుత్వం అండ ఉంది మేము ఎలాగైనా తీస్తామని భూమి గల వ్యక్తులను బెదిరింపులు చేస్తున్నారని ఈరోజు దాబుగుడ క్వార్ట్ కొండపైన సిపిఎం పార్టీ పంచాయతీ కమిటీ ఆధ్వర్యంలో కొండపైన నిరసన చేయడం జరిగింది సిపిఎం పార్టీ మాదల పంచాయతీ కార్యదర్శి కుమిడి రమేష్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో గల 9,గ్రామాలు నష్ట పోతున్నాయి దాబుగుడ,మాదల ,బొందుగుడ, రత్నగుడ, సరుబెడ్డ, పొట్టంగి పాడు, దోమలజోరు,రత్న కండి తుంగగడ్డ , ఈ కొండ పరిధిలో నుంచి ఊటగడ్డ ప్రవేశిస్తుంది ఈ కొండ తీయడం వలన మంచినీరు ఎండిపోయి పంట పొలాలు ఎడారిగా మారిపోతాయని పండలాది భూములు నష్టపోతున్నాయి,అన్నారు మాదల పంచాయితీ చిట్టం గొంది నుంచి ఊటగడ్డలు ప్రవేశించి తుంగగడ నుంచి ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు గ్రామల నుంచి విజయనగరం జిల్లా పచ్చిపెట్ట రిజర్వ్ డ్యామ్ లో ఈ గడ్డ చేరుకుంటుందని అన్నారు ఈ కొండ వలన చాలా గ్రామాలు నష్టపోతున్నాయని దొంగతనంగా సర్వేలు ఆపాలని డిమాండ్ చేశారు లేని ఏడాది భవిష్యత్తులో ప్రజా పోరాటాలు తప్పదన్నారు ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు గ్రామాల ప్రజలను చైతన్యం చేసి పోరాడుతామన్నారు అధికారం లో ఉన్న నాయకులు దొంగ సర్వేలు చేయించడం మానుకోవాలన్నారు ప్రజాగ్రహం తప్పదన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పంచాయితీ నాయకులు కె గోపాల్, కె లచ్చన్న, గ్రామస్తులు జి రఘువ ,ఎస్ సింహాద్రి, అప్పారావు, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 21న మెగా జాబ్ మేళా-915 ఖాళీలు భర్తీకి 15 సంస్థలు

పాడేరు, (విశాఖ సమాచారమ్): ఈ నెల 21వ తేదీన మారేడుమిల్లి లో గల యువ శిక్షణ కేంద్రం ప్రాంగణంలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామని, ఈ జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళాలో నవత రోడ్ ట్రాన్స్పోర్ట్, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, అమర్ రాజ బేటరీస్, అపోలో ఫార్మసీ, మథర్ అండ్ ఫాథర్ నర్సింగ్ సర్వీసెస్, వరుణ్ మోటార్స్, మోహన్ స్పిండెక్స్, సుభాగ్రహ ప్రాజెక్ట్స్, ముత్తూట్ ఫైనాన్సు, అస్ట్రో టెక్ స్టీల్స్, బ్లూ స్టార్ క్లైమేటెక్, డి మార్ట్, సెంట్రల్ ఫార్మసీ, రిలయన్సు జియో, డిక్సన్ ఇండియా, మొదలగు 15 సంస్థలు పాల్గొంటున్నాయని, వాటి ద్వారా 915 ఖాళీలు భర్తీ చేయటం జరుగుతుందన్నారు.

ఈ జాబ్ మేళాకు ఆసక్తి గల 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, ఇంజనీరింగ్ డిగ్రీ తో పాటు ఏదైనా డిగ్రీ పాసైన, 18 నుండి 30 సంవత్సరాల వయసు గల యువతీ యువకులు www.apssdc.ఇన్ అనే వెబ్ సైట్ నందు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్ తో పాటు ఆంధ్ర ప్రదేశ్ లో ఏ ప్రాంతంలోనైనా పని చేయాల్సి ఉంటుందని, వారి అర్హతలు, ఎంపికైన సంస్థ ఆధారంగా రూ.7,500 నుండి రూ. 40,000ల వరకు జీతం లభిస్తుందని కలెక్టర్ వివరించారు.

జాబ్ మేళాకు హాజరయ్యేవారు వారి దరఖాస్తు, విద్యార్హతల జిరాక్స్ ప్రతులు, ఆధార్, పాన్ కార్డు, పాస్పోర్ట్ సైజు ఫోటో తీసుకుని రావాలని, ఇతర వివరాలకు 99888 53335, 63046 34447 నంబర్లలో సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు.

పనుల పర్యవేక్షణలో అధికారులు చొరవ చూపండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రతి అధికారి వారి శాఖలను సంబంధించిన పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు ఆదేశించారు. శుక్రవారం ఆయన జివిఎంసి ఉన్నతాధికారులతో టెలికాన్ఫెరెన్స్ లో మాట్లాడుతూ ప్రతి అధికారి వారి శాఖలకు సంబంధించిన పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. ఫీల్డ్ విజిట్ కు వెళ్లి పనులను పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ విభాగంనకు సంబంధించిన పనులకు నాణ్యతలో ఎటువంటి లోపం లేకుండా చూడాలని, "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా పర్యవేక్షక ఇంజినీరింగ్ నుండి వార్డు కార్యదర్శి వరకు విజిట్ చేయాలని ఆదేశించారు. ప్రతి ఏరియాలో సమస్యలు అధికారులకు తెలిసి యుండాలన్నారు. సచివాలయ కార్యదర్శులు విధులు, వారు చేస్తున్న పనులపై పర్యవేక్షణ వుండాలని, అలాగే పారిశుధ్య కార్యక్రమాలు, డ్రైవర్లు చాలా వరకు బయోమెట్రిక్ హాజరు వేసిన తరువాత తూ తూ మంత్రంగా కొన్ని చోట్ల విధులు నిర్వహణ చేస్తున్నట్లు తెలుస్తుందని, వారిపై అధికారులు నిఘా ఉంచాలని, దీని వలన అనుకున్న పనులు, లక్ష్యాన్ని చేరుకోలేమని తెలిపారు. ఆస్తి పన్నులు, ట్రేడ్ లైసెన్సులు వసూలు వేగవంతం చేయాలని, ఏ ఏ జోన్లలో కలక్షన్ మందకొడిగా ఉన్నదో గుర్తించాలని, అక్కడ అధికారులు దృష్టి సారించి వసూలు వేగవంతం చేయాలన్నారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి ప్లాన్ మంజూరు విషయంలో ఖచ్చితత్వం పాటించాలని, బిల్డింగ్ ప్లాన్ ప్రకారం ఉందా లేదా గుర్తించాలని, ప్లాన్ ప్రకారం లేని బిల్డింగ్ నిర్మాణ పనులను ఆపాలని ఆదేశించారు.

2023 మే నెల నుండి రాష్ట్రమంతా ఫోర్టిఫైడ్ బియ్యం

పాడేరు, (విశాఖ సమాచారమ్): పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి ఐసిడిఎస్, పౌర సరఫరాలు, విద్య, గిరిజన సంక్షేమ శాఖాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయా శాఖల అధికారులతో సమీక్షించిన చైర్మన్ మాట్లాడుతూ, వచ్చే ఏడాది మే నెల నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ చేస్తామని స్పష్టం చేసారు. గత రెండు రోజులుగా జిల్లాలో పర్యటించిన కమిషన్ చైర్మన్ అనంతగిరి, అరకు, దుంబ్రిగుడ, పాడేరు మండలాలలోని 30 కేంద్రాలు (ఎం.ఎల్.ఎస్ పాయింట్లు, చౌక దుకాణాలు, అంగన్వాడి కేంద్రాలు, సంచార పంపిణీ వాహనాలు, పాఠశాలలు, వసతి గృహాలు) సందర్శించి లోటుపాట్లను గుర్తించి తగు సూచనలు జారీ చేసామని తెలిపారు. ఇంతవరకు రాష్ట్రవ్యాప్తంగా 366 కేంద్రాలు సందర్శించి కొన్ని కేంద్రాలపై చర్యలు కుడా తీసుకున్నామని స్పష్టం చేసారు. జిల్లాలో శాఖ తరుపున చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని, సమస్యలు పరిష్కరించుకుంటూ నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని, కమీషన్ లక్ష్యంగా పెట్టుకుందని, ఆ దిశలో అందరూ పనిచేయాలని స్పష్టం చేసిన కమిషనర్ అలసత్వాన్ని, నాణ్యతా లేమిని సహించేది లేదని, అటువంటి వారిపై చర్యలకు ఉపక్రమిస్తామని హెచ్చరించారు. సమస్యలను, అర్థం చేసుకోవటమే కాకుండా సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు.

అంగన్వాడి వర్కర్ల నిరక్షరాస్యత వల్ల కొన్ని కేంద్రాలలో తగు న్యాయం జరగటం లేనట్లు గుర్తించామని, అటువంటి కేంద్రాలపై మరింత దృష్టి సారించాలని సూచించారు. హాజరు నమోదులో, నాణ్యతలో రాజీ లేకుండా ఖచ్చితమైన కొలతలతో ఆహారాన్ని పెట్టాలని ఆదేశించారు. ఆహార పప్పులు, గుడ్లు, పప్పులు, నూనెలపై గడువు తేదీ పరిశీలించాలని కోరారు. సిడిపిఓలు క్రమం తప్పకుండ కేంద్రాలను సందర్శించాలని ఆదేశించారు.

మధ్యాహ్న భోజనంలో మెనూ తప్పనిసరిగా పాటించాలని, ఫోర్టిఫైడ్ బియ్యం గూర్చి అవగాహన కల్పించాలని చైర్మన్ ఆదేశించారు. పిల్లలకు బలమైన ఆహారం అందించటానికి విటమిన్లు, ఐరన్ కలిపి తయారు చేసిన ఫోర్టిఫైడ్ బియ్యం ప్రతి కిలోకు 50 గ్రాములు అందిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో అన్ని అంగన్వాడి, విద్యాసంస్థలలో పాటు ఏడు జిల్లాలలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు. పిల్లలే కదా ఎదో ఒకటి పెడదామని ఆలోచించకుండా వారికి పౌష్టికాహారం అందించాలని, వాళ్ళ హక్కులను కాలరాసే ప్రయత్నిస్తే తీవ్రంగా పరిగణించి చర్యలకు ఉపక్రమిస్తామని హెచ్చరించారు. ఇటీవల పాడేరు కెజిబివి విద్యార్థులు ఆహారం సరిగా అందించటం లేనందున ధర్నా చేసినట్లు, ఒక్క బెకన్ ముక్క మాత్రమె వేస్తున్నారని మెసేజ్లు వచ్చాయని తెలిపారు. ఆహార పంపిణీలో నాణ్యత, పరిమాణం లో తేడాలు ఉంటే 94905 51117 నంబర్కు వాట్సాప్ ద్వారా తెలియజేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

జాతీయ స్థాయిలో ఎపి ఫుడ్ కమిషన్ మూడవ స్థానంలో ఉందని, దానిని మొదటి స్తానంకు తీసుకు రావటానికి చేస్తున్న కృషిలో అందరూ సహకరించాలని కమిషన్ చైర్మన్ విజ్ఞప్తి చేసారు.

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ, ఫుడ్ కమిషన్ చైర్మన్ జిల్లాకు రావటం సంతోషకరమని, వారి సందర్శనలో గుర్తించిన లోపాలను సరి చేస్తామన్నారు. జిల్లాలో భౌగోళికంగా ప్రత్యేక పరిస్థితులు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ నాణ్యమైన సేవలు అందించటానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని చైర్మన్ కు తెలిపారు. కమిషన్ సూచనలను, సలహాలను అమలు చేస్తామన్నారు.

జేసి శివ శ్రీనివాస్ మాట్లాడుతూ పౌర సరఫరాలు, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం అమలు పై ప్రత్యేక దృష్టి సారిస్తామని, పంపిణీ సక్రమంగా జరిగే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని అందుకు మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తామని తెలిపారు. సంచార పంపిణీ వాహనాలు ఎత్తైన కొండ ప్రాంతాలకు వెళ్ళటం ఇబ్బందిగా ఉందని, సింగ్లల్ సమస్య కూడా ఉందని చైర్మన్ దృష్టికి తీసుకు వచ్చారు.

ఈ సమావేశంలో సబ్ కలెక్టర్, ఐటిడిఎ ఇంచార్జ్ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, పౌర సరఫరాల ఉప సంచాలకులు సురేష్, జిల్లా పౌర సరఫరా అధికారి శివ ప్రసాద్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ గణేష్ కుమార్, ఐసిడిఎస్ పథక సంచాలకులు సూర్య లక్ష్మి, జిల్లా విద్యాశాఖాధికారి డా. పి. రమేష్, డిఎంహెచ్ ఓ డా. బి. సుజాత, ఎటిడబ్ల్యుఓ ఎల్. రజని, సిడిపిఓలు, ఎంఇఓలు, తదితరులు పాల్గొన్నారు.

జనహిత మ్యాట్రిమొనీ

తెలుగు బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిరాపురం కోలనీ,

(కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు)

విశాఖపట్నం-530003

తేది : 16-10-2022, (ఆదివారం)

సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 400 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :

9393949345, 8074541283

9030841841 (సాయి గణేష్ : హైదరాబాద్)

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999.